RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

తెలంగాణ తల్లి

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :136 మంగళవారం, సెప్టెంబర్ 02, 2025, పేజీలు -20 వెల :5/-

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత



-ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం
-సిబిఐ విచారణకు బిజెపి ముందునుంచే డిమాండ్
-కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య
-సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు?
-గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీఆర్ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా
-22 నెలల పాటు నిర్లక్ష్యం చేశారన్న లక్ష్మణ్

2లో

## వారు కోరినట్లే సిబిఐ విచారణ



**నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే**

**పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్**

హైదరాబాద్,సెప్టెంబర్1 : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి - మిగతా2లో

## అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. తమకు మైక్ ఇవ్వడం లేదని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చారు. అక్కడి నుంచి గన్‌పార్క్ వద్ద అమరువీరుల స్థూపం వద్దకు వెళ్లారు. కెటిఆర్, హరీష్‌రావు సహా బిఆర్ఎస్ ఎంఎల్ఎలు అక్కడ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అది ట్రాష్ రిపోర్ట్, అది చెత్త రిపోర్ట్ అంటూ బిఆర్ఎస్ ఎంఎల్ఎలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై చర్చ జరగాలి అనుకుంటున్నప్పుడు తమకు మైక్ ఎందుకు ఇవ్వట్లేదని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ఆరునూరైనా.. బిసిలకు 42 శాతం ఇస్తాం

**'స్థానిక' ఎన్నికలలోల బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు చిత్తశుద్ధితో ఉన్నాం**

●బిసిలకు న్యాయం చేయాలని చూస్తుంటే బిఆర్ఎస్ అడ్డుకుంటోంది ●కెసిఆర్ చేసిన 2018 పంచాయతీరాజ్ చట్టమే ఇప్పుడు గుదిబండగా మారింది ●అసెంబ్లీలో రిజర్వేషన్ల బిల్లులపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్రంలో చట్టబద్ధంగా, చిత్తశుద్ధితో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్లు జనాభా ప్రాతిపదికన ఎవరికి ఎంత రిజర్వేషన్లు ఇవ్వాలో అంత ఇచ్చేందుకు కృషి చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ అడ్డుపడుతోందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. ఆరునూరైనా రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల రెండో రోజు ఆదివారం బీసీ రిజర్వేషన్లపై చర్చ ప్రారంభం కాగా ఆ చర్చలో బిఆర్ఎస్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో స్పందించారు.రిజర్వేషన్ల అమలుపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీకి తెలియకుండా తాను నిర్ణయం తీసుకోలేదని అసెంబ్లీ సాక్షిగా ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, - మిగతా2లో

## కాళేశ్వరం బాధ్యులపై క్రిమినల్ చర్యలు

**అవసరమైతే సిబిఐ, సిఐడిలతో విచారణ**
**అప్పటి ఇఎన్‌సి మురళీధర్, చీఫ్ ఇంజినీర్ హరిరాం, నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్‌కె జోషి, సిఎం అదనపు కార్యదర్శి స్మితాసబర్వాల్‌పై క్రిమినల్ కేసులు**
**నిబంధనల ఉల్లంఘనలు, నిర్మాణ, నాణ్యత లోపాలు**
**సుస్పష్టం నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల నిర్మాణంలో అడుగడుగునా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీనిపై రాష్ట్ర ప్ర భుత్వం ఏర్పాటుచేసిన సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ కమిషన్ తన నివేదికలో ఎత్తిచూపింది. సాంకేతిక ప్రమాణాలు పాటించకపోవడం, - మిగతా2లో



2

## కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

- హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు
- కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో

## బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

**-గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు -బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. - మిగతా2లో



## త్వరలో 408 నక్షా గ్రామాల్లో రీసర్వే

**మంత్రి పొంగులేటి**



తెలంగాణపత్రికప్రతినిధి:ప్రజలకు మరింత మెరుగైన పారదర్శక సేవలు అందించడానికి వీలుగా, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసందానం చేసేలా సాఫ్ట్వేర్ను రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రేషన్లకు సర్వేమ్యాప్ను జతచేయాలని భూభారతి చట్టంలో పేర్కొనట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. -మిగతా2లో

## నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు



-ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ
-ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ
-గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి

వివరాలు2లో

## భారత్, రష్యాలది బలమైన స్నేహం



**-పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**
**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు-పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. - మిగతా2లో



## బతుకమ్మకు అంతర్జాతీయగుర్తింపు

**పోస్టర్ విడుదల చేసిన మంత్రులు**

తెలంగాణపత్రికప్రతినిధి: బతుకమ్మ పండుగను అంతర్జాతీయస్థాలిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. - మిగతా2లో

## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

**-250 మంది మృతి-**




### అఫ్ఘనిస్తాన్‌ను ఆదుకుంటాం మోదీ అభయం

న్యూఢిల్లీ: అఫ్ఘనిస్తాన్ లో సంభవించిన భారీ భూకంపం లో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.భూకంపం దాటికి నష్టపోయిన అఫ్ఘాన్‌కు అన్నిరకాల - మిగతా2లో



## కాళేశ్వరం కమిషన్ నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్

తెలంగాణపత్రికప్రతినిధి:

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. - మిగతా12లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# వారు కోరినట్లే సిబిఐ విచారణ

-మొదటిపేజీ తరువాయి :మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు-ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

-మొదటిపేజీ తరువాయి :బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## త్వరలో 408 నక్షా గ్రామాల్లో రీసర్వే: మంత్రి పొంగులేటి

-మొదటిపేజీ తరువాయి : దీనిని దృష్టిలో పెట్టుకొని భూభారతి పోర్టల్ సర్వే మ్యాప్ లింక్ చేసేలా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్వేర్ను అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయం లో సోమవారం రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగం, ఎన్ఐసి అధికారులతో సమావేశు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి పోర్టల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా పోర్టల్ నిర్వహణ మరిం త సులభతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఐసి అధికారులకు సూచించారు. కొత్తగాలు భివృద్ధి చేసేసాఫ్ట్వేర్లో కోర్టు కేసుల మానిటరింగ్ సిస్టమ్ ఉండేలా చూడాలన్నారు. నక్షా లేని ఐదు గ్రామాల్లో రీసర్వే కాలికి వచ్చిందని, ఈ నేపథ్యం లోనే మిగిలిన 408 గ్రామాల్లో మరి కొద్ది రోజుల్లోనే రీసర్వేను ప్రారం భిం చబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తో రాష్ట్రం లో భూవివాదాల పరి ష్కారానికి ఈ సర్వే మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ కార్యదర్శి మందా మకరంద్ . ఎన్విసి ఎస్ఫోఓ ప్రసాద్, విజయ్మహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు అంతర్జాతీయగుర్తింపు

-మొదటిపేజీ తరువాయి :గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటకశాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే పండగ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

-మొదటిపేజీ తరువాయి : ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం..

-మొదటిపేజీ తరువాయి :భారత్ పొరుగు దేశం అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో సంభవించిన ఈ భూకంపం రిక్టార్ స్కేల్‌పై 6.0 తీవ్రతగా నమోదైంది. ఈ ప్రకృతి ప్రకోపానికి 250 మందికిపైగా మృతి చెందగా.. 500 మంది వరకూ గాయపడి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం 8 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత వరుసగా మరో నాలుగు సార్లు భూకంపం సంభవించింది. 1.08 గంటల నుంచి ఉదయం 5.16 గంటల సమయంలో ఇక్కడ భూమి కంపించినట్లు సమాచారం. అయితే అఫ్ఘానిస్థాన్ అధికారులు మాత్రం 20 మందే ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు చెబుతున్నారు. కానీ, యూఎస్ జియోలాజికల్ సర్వే మాత్రం వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఈ భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. బాధితులుక అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్ట్‌లు పెడుతున్నారు.

## అప్ఘనిస్తాన్‌ను ఆదుకుంటాం.. మోదీ అభయం

-మొదటిపేజీ తరువాయి : భూకంపం దాటికి నష్టపోయిన అఫ్ఘాన్‌కు అన్నిరకాల మానవతా సాయాన్ని అందిస్తామని, అందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. చైనా పర్యటనలో ఉన్న మోదీ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. 'అఫ్ఘాన్ భూకంపంలో జరిగిన ప్రాణనష్టం తీవ్ర విచారం కలిగిస్తోంది. ఈ విపత్తులో కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. బాధితులను ఆదుకునేందుకు అన్నిరకాల మానవతా సాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని మోదీ ట్వీట్ చేశారు. అఫ్ఘాన్‌లో ఆదివారం అర్ధరాత్రి రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ పెను భూకంపం ధాటికి 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 2,500 మందికి పైగా గాయపడ్డారు. అనేక గ్రామాలు దెబ్బతిన్నాయి. ఈ క్లిష్ట సమయంలో అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు ఆదుకోవాలని తాలిబన్ ప్రభుత్వం కోరింది. ఆహార సామగ్రి సరఫరా కాగా, అఫ్ఘాన్ భూకంపంలో పెద్దఎత్తున ప్రాణనష్టం జరగడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ ఆదేశ విదేశాంగ మంత్రి అమిర్ ఖాన్ ముత్తాఖికి సంతాపం తెలియజేశారు. భారత్ అన్నివిధాలా ఆదుకుంటుందని చెప్పారు. టెంట్లు, ఆహార సరఫారాలు, ఇతర సహాయక సామాగ్రిని అఫ్ఘాన్‌కు పంపుతున్నట్టు తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

-మొదటిపేజీ తరువాయి : కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్ బాధ్యత వహించాలని బిజెపినేత కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాళేశ్వరంపై బిజెపి వైఖరే నిజమని మరోసారి రుజువైందని అన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై బిజెపి సిబిఐ విచారణను కోరిందని, కాంగ్రెస్ మాత్రం బిఆర్ఎస్ ను కాపాడుతూ ఆలస్యం చేసిందని విమర్శించారు. నిజానికి తలవంచి సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగింతకు అంగికరించారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే సిబిఐకి లేఖ ఇవ్వాలని బండి సూచించారు. గతంలో ఓఆర్ఆర్ టోల్ -టెండర్లపై కాంగ్రెస్ సిట్ ను ప్రకటించిందని, అది నేటికి ఆచరణ రూపంలోకి రాలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్ లా కొనసాగుతోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇవ్వాలని మొదటి నుంచి బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఆధారాలతో సీబీఐకి సహకరించాలని సూచించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ నేతలు మెక్కినదంతా కక్కించాలని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం అవినీతిలో లేరనే విషయాన్ని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై గౌరవం లేకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడతారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు వలనే సీబీఐ విచారణను ఆలస్యం చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితుల్లోనే రేవంత్ రెడ్డి.. కాళేశ్వరాన్ని సీబీఐకు అప్పగించారని చెప్పుకొచ్చారు. 22నెలలు ఎందుకు ఆలస్యం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలిని నిలదీశారు. సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీ-ఆర్ భుజాలు తడుముకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అహం తగ్గలేదని.. ప్రజలు ఓడించినా బుద్ధి రావటం లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని పీసీసీ హోదాలో రేవంత్ అన్నారని గుర్తుచేశారు. అన్ని ఆధారాలను రేవంత్ రెడ్డి సీబీఐకు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ సంపను దోచుకున్న వారిని ఖచ్చితంగా శిక్షించాలని హెచ్చరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు లేదని తెలిపారు.

# ఆరునూరైనా.. బిసిలకు 42 శాతం ఇస్తాం: సిఎం రేవంత్

-మొదటిపేజీ తరువాయి : ఇప్పటికే ప్రధాని అపాయింట్ మెంట్ కోసం ఐదు సార్లు ప్రయత్నించామని అన్నారు. ప్రధానిపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ జంతర్ మంతర్‌లో ధర్నా కూడా చేశామని, ఇతర రాష్ట్రాల వారు తమకు మద్దతిచ్చారు కానీ అక్కడే ఉన్న బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం స్పందించలేదని విమర్శించారు. బలహీనవర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని సిఎం వ్యాఖ్యానించారు. కోర్టు ఆదేశాలో డెడికేటెడ్ కమిషన్ వేశాం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హైకోర్టులో వేసిన పిటీషన్‌పై కోర్టు ఇచ్చిన ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో డెడికేటెడ్ కమిషన్‌ను వేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలని తాము ప్రయత్నిస్తోంటే బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించి ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్ కు పంపిస్తే గవర్నర్, గత సీఎంల మధ్య ఉన్న సాన్నిహిత్యం కారణంగానే బిల్లులు ఆగాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తెరవెనుక లాబీయింగ్ జరిగిందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలైతే తాను సంతోషంగా ఉంటానని మాత్రమే బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారని, తమ నాయకులైన కేసీఆర్, కేటీఆర్ ఈ బిల్లు అమలైతే సంతోషంగా ఉండరని చెప్పకనే చెప్పారని చురకలు వేశారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుపై ఆరోపణలు చేయడం మాని, సూచనలు చేయాలని గంగుల కమలాకర్‌ను కోరారు. ఎలాంటి సవరణలు లేకుండా బిల్లును ఆమోదించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. అది కల్వకుంట్ల కుటుంబం కాదని, ఎవరూకలవకుండా చూసే కుటుంబమని కేసీఆర్ కుటుంబంపై వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న చిత్తశుద్ధి కేసీఆర్‌కు ఏ మాత్రం ఉన్నా సభకు వచ్చేవారని అన్నారు. ఈ సభను వేదికగా చేసుకొని బలహీన వర్గాలకు అనుమానం కలిగేలా గంగుల కమలాకర్ తప్పుడు సమాచారాన్ని ఇవ్వొద్దని కోరుతున్నానని అన్నారు. అడ్డంకులు రాకూడదనే అధికారులు, మంత్రుల కమిటీలను ఇతర రాష్ట్రాలకు పంపించాం బీహార్, రాజస్థాన్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో జివో అమలు చేస్తే అడ్డంకులు వచ్చాయని గంగుల కమలాకర్ గతంలో చెప్పారని అయితే అలాంటి అడ్డంకులు తెలంగాణలో రాకూడదనే అధికారుల కమిటీని, మంత్రులను పంపించి ఇతర రాష్ట్రాలలో సమాచారాన్ని సేకరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. న్యాయపరంగా ఎదుర్కొన్న సమస్యలను పరిశీలించిన తర్వాతనే డెడికేషన్ కమిషన్‌ను నియమించామని అన్నారు. ఈ మొత్తం ప్రక్రియ 2024 ఫిబ్రవరి 4న మొదలుపెట్టి 2025 ఫిబ్రవరి 4 న పూర్తి చేశామని తెలిపారు. 365 రోజుల్లో పకడ్బందీగా చట్టాన్ని చేసి స్థానిక సంస్థల్లో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు. మంత్రివర్గంలో తీర్మానం చేసి శాసనసభలో ఆమోదించుకుని విద్య, ఉద్యోగ రంగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు రెండు వేర్వేరు బిల్లులను గవర్నర్‌కు పంపించామని సిఎం వివరించారు. గవర్నర్ వాటిని ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపిస్తే ఐదు నెలలుగా ఆ రెండు బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈలోగా స్థానిక సంస్థల ఎన్నికలపై కొందరు హైకోర్టుకు వెళ్లారని, దీంతో సెప్టెంబరు 30 లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. 2018లో ఆనాడు కేసీఆర్ తీసుకొచ్చిన చట్టం గుదిబండగా మారిందని వ్యాఖ్యానించారు. అందుకే తమ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని గవర్నర్‌కు పంపామని చెప్పారు. గవర్నర్ వీళ్ల మాటలు నమ్మి ఆ ఆర్డినెన్స్‌ను కూడా రాష్ట్రపతికి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెరవెనక లాబీయింగ్ చేసి రాష్ట్రపతికి పంపేలా చేశారని విమర్శించారు. ఆర్డినెన్స్ ఆమోదం పొందలేదు కాబట్టి అత్యవసరమైతే ఆ బిల్లును సభలో ఆమోదించుకుంటామని, ఇవాళ ఆ బిల్లును ఆమోదించుకుందాం అంటే ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బలహీన వర్గాలు ఒకరినొకరు అవమానించుకుని ఇతరుల ముందు పలుచన కావొద్దని, గంగుల కమలాకర్, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల మధ్య జరిగిన సంభాషణపై సిఎం వ్యాఖ్యానించారు.

# కాళేశ్వరం బాధ్యులపై క్రిమినల్ చర్యలు

-మొదటిపేజీ తరువాయి :మంత్రివర్గం ఆమోదం, ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగినట్లుగా తన 660 పే జీల నివేదికలో పేర్కొంది. ఇందులో ప్రధానంగా కమిషన్ ఎత్తిచూపిన లోపాల్లో డ్యామ్‌లకు బ్యారేజిల మధ్య తారతమ్యం లేకుండా నిర్మాణం జరిగిందని కమిషన్ తప్పుపట్టింది. తన నివేదికలోని అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఈ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం భావిస్తే సిబిఐ లేదా సిబిసిఐడి విచారణ సం స్థలతో విచారణ జరిపించాలని కూడా కమిషన్ సిఫార్సు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణాల విషయంలో సమగ్రంగా హైడ్రాలజికల్, జియోటెక్నికల్ పరిశీలనలు తప్పనిసరి చే యాలని అభిప్రాయం వ్యక్తం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణాలు జరిగిన చోట జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ పూర్తిస్థాయిలో సమగ్రంగా జరగలేదని పేర్కొంటూ బ్యారేజిల నిర్మాణాల స్థలాల్లో సరైనరీతిలో నమూనాలు తీసుకోలేదని, ఫౌండేషన్ ట్రీట్‌మెంట్ డిజైన్లు పూర్తిస్థాయి డేటా ఆధారంగా లేవని కమిషన్ ఎత్తిచూపింది. బ్యారేజీ నిర్మాణంలో కాంక్రీటింగ్ సమయంలో క్వాలిటీ కంట్రోల్ ప్రమాణాలు పాటించలేదని, గ్రౌటింగ్ పనులు సరిగ్గా చేయకపోవడం వల్లనే మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటు, పగుళ్ల కారణమని పేర్కొంది. నిర్మాణ సమయంలో జాయింట్లను స రిగ్గా ట్రీట్ చేయకపోవడం వల్ల కాంక్రీట్ పటిష్టం గా లేకుండా పోయిందని వెల్లడించింది. నిర్మాణ సమయంలో వివిధ దశల్లో నిర్వహించాల్సిన పరీక్షలు మొక్కుబడిగా తప్ప పూర్తిస్థాయిలో జరగలేదని కమిషన్ పేర్కొంది. మేడిగడ్డ వద్ద బ్యారేజి ని ర్మాణం గురించి వ్యాప్కోస్ సంస్థ ఎలాంటి ప్రస్తావన చేయలేదని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ముం దుగానే మేడిగడ్డ వద్ద బ్యారేజి నిర్మించాలని నిర్ణయించింది కానీ, అది వ్యాప్కోస్ నివేదిక ఆధారం గా తీసుకున్న నిర్ణయం కాదని వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజిలో ఏడో బ్లాక్‌లోని ఆరు పిల్లర్లు కుంగిపోయాయని సంబంధిత ఇంజినీర్ మహాదేవ్‌పూర్ పోలీసు స్టేషన్‌లో నమోదు చేసినట్లు కమిషన్ ప్రస్తావించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, రూపకల్పన, నిర్మాణంలో ని ర్లక్షం వంటి లోపాలు ఉన్నట్లు కమిషన్ తేల్చింది. అంచనాలు, పరిపాలనా అనుమతులు మం జూరు విషయంలో సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లుసి) నుంచి అనుమతులు పొందే విషయంలో సరైన విధానాన్ని అనుసరించలేదని తెలిపింది. ప్ర భుత్వ ఉత్తర్వులు జి.వో నెం.28 ప్రకారంగా ఏర్పాటైన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికలో మేడిగడ్డ వద్ద బ్యారేజి నిర్మాణానికి అనుకూలమైన చోటు కాదని స్పష్టం చేసినప్పటికీ ప్రభుత్వం దానిని పరిగణలోకి తీసుకోకుండానే నిర్మాణం చేపట్టిందని కమిషన్ తప్పుపట్టింది. అంతే కాకుండా తుమ్మిడి హెట్టి వద్ద నీరు అందుబాటులో ఉండదనే కార ణం సరైంది కా దంటూ సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్లుసి) 2015, 2017 సంవత్సరాల్లో ఇచ్చిన లేఖల్లో పే ర్కొన్న వివరాలు ఒకే విధంగా ఉన్నట్లు పేర్కొం ది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యా రేజిలు నిర్మించాలనే నిర్ణయం పూర్తిగా అప్పటి ముఖ్యమంత్రిదేనని కమిషన్ స్పష్టం చేసింది. కాంట్రాక్టుల్లో అవలంబించిన విధానం తప్పే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టు ఏజెన్సీలకు ఇచ్చిన పనులను ఘోష్ కమిషన్ తప్పు పట్టింది. కాం ట్రాక్టుల విషయంలో టర్న్ కీ ప్రాతిపదికన ఇ వ్వాల్సి ఉండగా, చట్టవిరుద్ధంగా లమ్సమ్ బేసిస్ లో ఇవ్వడాన్ని తప్పుపట్టింది. కమిషనరేట్ ఆఫ్ టెండర్స్ ద్వారా వర్క్ టెండర్లు ఆహ్వానించకపోవడాన్ని కూడా కమిషన్ తప్పు పట్టింది. అంతే కాకుండా ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వ్యవహారాలు జరిగాయని గుర్తించింది. వ్యాప్కోస్ ఇచ్చి న డిటైల్డ్ ప్రాజె క్టు రిపోర్టు(డిపిఆర్)లోని సాంకేతిక అంశాలను పరిశీలించకుండానే అంచనాల ను ఆమోదించార ని, అంచనాలను రెండుసార్లు ఆమోదించాల్సి వ చ్చిందని, రెండోసారి అంచనాల సవరణ సందర్భంలో కాంట్రాక్టు కండిషన్లను సడలించి నిర్మాణ సంస్థలకు లాభాలు కలిగించే విధంగా చేశారని ఘోష్ నివేదికలో పొం దుపరిచింది. ఇలాంటి మా ర్పులన్నీ ఉద్దేశ్యపూర్వకంగా, దురుద్దేశ్యంతో ప్ర జా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు కమిషన్ తే ల్చింది. నిర్మాణ సంస్థలకు సబ్‌స్టాన్షియల్ కంప్లిష న్ సర్టిఫికేట్, సర్టిఫికేట్ ఆఫ్ కంప్లిషన్ ఆఫ్ వర్క్ జారీచేయడం చట్టవిరుద్ధమని తెలిపింది. నిర్మాణ సం స్థలకు బ్యాంక్ గ్యారెంటీలు విడుదల చేయడం కూడా చట్టవిరుద్ధమని కమిషన్ నిర్ధారించింది. నిర్మాణ సంస్థలు నిర్ణీత కాలంలో పనులు పూర్తిచేయకపోవడానికి పెనాల్టీలు విధించకపోగా, ని బంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు కాలాన్ని పొడిగించడాన్ని కమిషన్ తప్పుపట్టింది. మూడు బ్యా రేజీలకు సంబంధించి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ లోపాలు ఉన్నాయని, వీటి ఓ అండ్ ఎం మా న్యువల్ కూడా అందుబాటులో లేదని పేర్కొంది.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

-మొదటిపేజీ తరువాయి : కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు

హైదరాబాద్,సెప్టెంబర్1: భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ- నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడంపై తీర్పు సందర్భంగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవసరముందన్నారు. ఓటు- వేసే ప్రతి పౌరుడు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ అభిప్రాయాన్ని కలిగి ఉంటారని అన్నారు. నేను ప్రతి ఎన్నికల్లో పాల్గొని నా ఓటు- హక్కు వినియోగించుకున్నాను. పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాల గురించి నేను మాట్లాడుతాను. రాజకీయ ముళ్లకిరీటం ఎందుకు నెత్తిన పెట్టుకున్నారని కొందరూ అడుగుతున్నారు. వాళ్లందరికీ రాజ్యాంగాన్ని పట్టుకొని సమాధానం చెబుతున్నాను. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయపరమైన పదవి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదుసార్లు రాజ్యాంగంపై నేను ప్రమాణం చేశాను. రాజ్యాంగానికి లోబడి ఉండటమే కాదు, కాపాడటం నా బాధ్యతని, ఆదేశిక సూత్రాలను పాటించే వ్యక్తిని నేను అని అన్నారు. ఈ దేశంలోని ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులు అయ్యారు. ఓటరు లిస్ట్ చిత్తు కాగితం అని కొంతమంది అనుకుంటున్నారు. మాకు ఇష్టం ఉన్న వారి పేరు రాస్తాం, ఇష్టం లేని వాళ్ల పేర్లు రాయమంటే ఎలా అని ప్రశ్నించారు. మెజారిటీ ఉంది చట్టం చేస్తాం అంటే ఎలా..?.రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉన్నంత వరకే దానికి రక్షణ అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వరద నీటితో రవాణా సమస్యలు - విద్యానగర్ కాలనీ ప్రజల ఆవేదన

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్01 సెప్టెంబర్
( తెలంగాణ పత్రిక)

చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని చింతలచెరువు వరద నీరు రాష్ట్ర రహదారిపై చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ వందలాది మంది వాహనదారులు, విద్యార్థులు, కార్మికులు ఈ మార్గాన్ని వినియోగించుకుంటుండగా, రహదారి పైకి చేరిన నీరు రవాణాకు ఆటంకంగా మారింది. స్థానికులు చెబుతున్న ప్రకారం, చెరువు ముందు భాగంలోని బఫర్ జోన్ పరిధిలో బౌహుళ అంతస్తుల



నిర్మాణాలు జరగడం వల్లే వరద నీటి ప్రవాహం ఆగిపోతోందని, దీనివల్ల నీరు రహదారిపై నిలిచిపోతోందని ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "కాసులకు కక్కుర్తి పడి అధికారులు నిర్మాణాలను ఆపకుండా చూసేయడం, రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని పరిష్కారం చూపకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదం తప్పద" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు డిమాండ్ చేస్తూ, వరద నీటిని మళ్లించే విధంగా భారీ స్థాయిలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రహదారి రవాణా సౌకర్యాలు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

# వామన అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన వరసిద్ధి వినాయకుడు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం అశోక్‌నగర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో



భాగంగా గణనాథుడిని దశావతారాల్లో ఒకటైన వామన అవతారం లో అలంకరించి భక్తులకు కటాక్షానందం పంచారు. బాలాపూర్‌లో గణనాధుని విగ్రహం ఎలా వైభవంగా ఉంటుందో, అదే తరహాలో అశోక్‌నగర్‌లో కూడా అలాంటి విగ్రహాన్ని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతిష్ఠించినట్లు వారు తెలిపారు. అందువల్ల బాలాపూర్ వెళ్లి దర్శనం చేసుకోలేని భక్తులు ఇక్కడికి వచ్చి పూజలు చేసి నమస్కరించుకుంటారని తెలిపారు.



ప్రతిరోజూ సాయంత్రం 7 గంటలకు పంచహారతి, పల్లకి సేవలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. 40 సంవత్సరాలుగా నిరంతరాయంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, 20 ఏళ్ల క్రితం గణనాథుడి ప్రతిష్ట జరిగినట్లు వారు గుర్తుచేశారు. ప్రతిరోజు సాయంత్రం భక్తులను అలరించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సోమవారం కావడంతో భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# 'ఉపాధి'లో పొలం బాటల అభివృద్ధి

-రైతన్న పొలాలకు దారి.
-పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్
-విద్యుదాఘాతంతో ఐదు ఎద్దు లు మృతి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 01 :-.

అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్ హత్నూర్ మండల భోస్ర గ్రామా రైతులు మరియు గిర్నూర్ గ్రామ రైతు తమ పొలాలకు వెళ్లేందుకు సరైన బాటలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నాటు గట్ల వెంట, డొంకల వెంట పొలాలకు వెళ్తున్నా సందర్భం రైతులు మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ తెలుపడంతో వెంటనే పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ కి దృష్టికి తీసుకెళ్లి రైతులు పొలాల్లో పండిన పంటలను తరలించటం కష్టంగా మారింది. వాటిని మోసుకొచ్చే క్రమంలో కొందరు రైతులు గాయపడుతున్నారు. భోస్రా గ్రామ, మరియు గిర్నూర్ గ్రామ రైతులు పొలాల నుంచి దారులు లేక



తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు మాజీ ఎంపీటీసీ గజానంద్. ఈ నేపథ్యంలో సనుకులంగా స్పందించినా పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ రైతులు సమస్యలు కోసం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పొలాలకు బాటగా నిధులు మంజూరు చేయించరూ. గిర్నూర్ గ్రామానికి 4 ,70 నాలుగు లక్షల డెభై వేల రూపాయలు, 1, కిలోమీటర్, 2. ( రెండు) కిలోమీటర్ 9.40 తొమ్మిది లక్షల నాపై వేల రూపాయలతో గిర్నూర్ గ్రామానికి, మరియు బోస్రా స్మశాన వాటికలో వెళ్లే దారి 1.5 (ఒకటిన్నర) కిలోమీటర్ 7,05 ఏడు లక్షల ఐదు వేల రూపాయలతో మంజూరు చేయించారు. పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీలు భాగంగా రైతులకు ఉపయోగపడేలా పశువుల షెడ్లు, ఆజోల్లా పెంపకం, వర్మీ కంపోస్టు తయారీ పనులు, జలనిధి ద్వారా చెక్‌డ్యాంల నిర్మాణం, ఇంకుడు గుంతలు, వ్యవసాయ బావులు, వర్షం నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు చేపట్టవచు అని తెలిపారు. పొలాలకు బాటగా ఉపాధి హామీ పథకంలో నిధులు కేటాయించి మంజూరు చేయించడంతో రైతుల్లో హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు సొంటకె గజానంద్, మాజీ జడ్పీటీసీ తాటిపల్లి రాజు , మరియు భోస్ర గ్రామానికీ చెందినా రైతులు పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ సార్ గారికి వారి స్వగృహంలో శాలువాతో సత్కరించారు.

# ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చిన ఎస్ఎం యూత్ సభ్యులు

-అభినందిస్తున్న స్థానికులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ కు వెళ్లే దారిలో మూలమలుపు వద్ద డ్రైనేజ్ పై గల స్లాబ్ పగిలిపోయి పెద్ద గుంత తయారైంది ఈ దారిలో పెద్ద ఎత్తున వాహనాలు ప్రజలు రవాణా కొనసాగిస్తుంటారు ఇట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు అధికారులకు పలుమార్లు విన్నవించిన వారు పట్టించు



కోకపోవడంతో స్థానిక ఎస్ ఎం యూత్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చివేసి మూలమలుపు వద్ద గల పెద్ద సమస్యను తీర్చి పట్టణ కేంద్రంలో పలువురికి ఆదర్శంగా నిలిచారు సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎస్ఎంఎస్ సభ్యులను స్థానికులు అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నెవూరి కోటయ్య గారి రాజేందర్ రెడ్డి, అక్క పెల్లి నాగరాజు, వేషాల రాజు, దండు శ్రీకాంత్, పంతుల వారి సతీష్, గంట రాజు, గంట రమేష్, గడ్డం బాలు, పినింగారి రాజు, దత్తు, సాయి, తదితరులు ఉన్నారు

# వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి






-పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 01 :-

అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ ప్రభుత్వం బాలికల పాఠశాలలో మరియు ఆశ్రమ పాఠశాల ( గర్ల్స్) హాస్టల్లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 46 మంది విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు 6 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించడం జరిగింది వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయేరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డా, కిరణ్ కుమార్ ఏంఓ,రాథోడ్ కైలాష్, ( హెల్త్ అసిస్టెంట్ ), ఏఎన్ఎం ,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హంగార్గలో కొత్త రేషన్ కార్డులు పంపిణి



పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1..

పోతంగల్ మండలంలోని హంగార్గ ఫారం గ్రామంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా కొత్త రేషన్ కార్డులను రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది . మంజూరైన రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు 112 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ....ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ మండలాలను గ్రామాలకు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ గ్రామస్తులకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏజాజ్ ఖాన్ దిలీప్ కుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ సజ్జాద్ గ్రామ పెద్దలు వాల్యాద్ధిన్ బాపురావు సూరారెడ్డి ఎస్టి నాయక్ కిసాన్ యూత్ నాయకులు ఫిరోజ్ నిసార్ పాషా మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మౌలానా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో కోలాటం మాస్టర్ మహీంద్రకు సన్మానం




కూకట్‌పల్లి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ లోని పీవీ నరసింహారావు పార్కులో కోలాటం మాస్టర్ మహీంద్రను ఆ పార్కు కమిటీ వారు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్క్ ఆవరణ వద్ద ఏర్పాటైన గణేష్ మండపంలోని వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం కోలాటం మాస్టర్ మహేంద్రను మహిళలు సత్కరించారు. లయన్స్ క్లబ్ మహిళా మండలి ప్రతినిధులు రేఖ, సుభాసిని, కృష్ణవేణి, శివలీల, ఇంద్రాణి, వైజయంతి, శ్రీలక్ష్మి, అరుణ, లాస్య, లక్ష్మి, మంగారాణి, నాగశైలజ, ప్రతిభ, స్వాతి, వల్లి ప్రభృతులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు వినాయకుడి విగ్రహాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, పెద్దసంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# వినాయకుడికి పూజలు నిర్వహించిన బీజేవైఎం ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మండపాలలో కొలువుదీరిన గణనాథుడిని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులకు కుమార్ యాదవ్ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల శుభాలు, సిరిసంపదలు సమకూరుతాయన్నారు. కాలనీవాసులు, భక్తులు కలిసిమెలిసి ఏటా సాంప్రదాయబద్ధంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం శుభపరిణామమన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని, స్నేహభావాన్ని మరింత పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు ఈ సందర్భంగా కుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ సజ్జనర్ కుటుంబ సమేతంగా గణనాథుడి నిమజ్జనం



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో గల బావిలో ఐపీఎస్, ఆర్టీసీ ఎండి వి.సి. సజ్జనర్ గారు కుటుంబ సమేతంగా స్వగృహంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని ఘనంగా నిమజ్జనం చేశారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రాల నడుమ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సజ్జనర్ గారిని దేవాలయ ప్రాంగణంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సుధాకర్, వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకులు నానాజీ పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పేకాట రాయుల్లను అరెస్టు చేసిన పట్టణ పోలీసులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1



పట్టణంలోని విద్యానగర్ లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ తన సిబ్బందితో పాటు వెళ్లి పేకాట ఆడుతున్న 11 మందిని పట్టుకుని వారి వద్ద నుండి 95150 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని పేకాట రాయుళ్ళ ను పోలీస్ స్టేషన్ కు తరలించి వారందరి పై కేసు నమోదు చేసినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ తెలిపారు..

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 1 ( తెలంగాణ పత్రిక).



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చందు జయంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళు లర్పిస్తూ క్రీడల పట్ల గౌరవాన్నిపెంపొందించుకోవడానికి మల్లారెడ్డిపల్లి యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో ఎనిమిది జట్లు పాల్గొనగా మొదటి విజేతగా చల్లూర్ జట్టు, రెండో విజేతగా నిలిచిన మల్లారెడ్డిపల్లి జట్టులకు యూత్ అధ్యక్షులు కర్రె నాని, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు నిమ్మల రాజయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో దూలం సురేష్ గంధం ప్రశాంత్,రాజు,కిషన్, విజయ్,సన్నీ,గణేష్ ,హర్షవర్ధన్ రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక కుటుంబంలోని ఓట్లన్నీ ఒకే వార్డులో కేటాయించాలి



భిక్నూర్, సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక )

భిక్కనూరు మండల కేంద్రంలో జరిగినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఆర్.టి.ఐ ప్రతినిధి గంగల రవీందర్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు జరిగే ఎన్నికలలో ఒక ఇంట్లోని ఓట్లన్నీ మొత్తం ఒకే వార్డులో కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశాడు. ఎన్నికలలో వార్డు మ్యాపింగ్ తయారుచేసి ఇలాంటి గందరగోళం ఏర్పడకుండా ప్రజలకు సౌకర్యవంతంగా ఎన్నికలలో విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



జన్నారం భోజనపు సురేందర్ సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జన్నారం మండల ఎంపీడీవో ఉమర్ షరీఫ్,తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చి, వివిధ సమస్యలపై అధికారులకు అర్జీలను సమర్పించారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని అర్జీదారులకు అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంగీత,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పేపల్లి లో గణేష్ నిమర్జనం



జహీరాబాద్ నియోజకవర్గం,తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01,

మొగుడంపల్లి మండలం లోని ఇప్పేపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గణేష్ నిమర్జనం లో గ్రామంలోని యువత, గ్రామ ప్రజలు, అందరూ పాల్గొనడం జరిగింది. హనుమాన్ మందిరం యొక్క కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం మరియు లడ్డు వేలంపాట చేయడం జరిగింది. యువత లడ్డు వేలం పాటలో పాల్గొని మామిడిగి ఆనంద్ కుమార్ 51,000/- రూపాయలకు మొదటి పూజ లడ్డును దక్కించుకోవడం జరిగింది. యువత మరియు గ్రామ ప్రజలు ఎంతో సంతోషంగా శాంతియుతంగా గణేశుని నిమర్జనం జరుపుకొని ఆ గణేశుని ఆశీర్వాదలు తీసుకోవడం జరిగింది.

## ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన కొండపాక వాసి

-ఘనంగా సన్మానించిన గ్రామస్తులు..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 1 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన పానుగంటి పోశయ్య- శారద దంపతుల ప్రథమ పుత్రుడు పానుగంటి అభినవ్ ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యా బోధన పూర్తి చేసుకొని హైదరాబాద్ ఘట్కేసర్ లో ఆ తర్వాత ఘట్కేసర్ లో శ్రీనిధి ఇన్స్టిట్యూట్ బీటెక్ పూర్తి చేసుకొని ఇండియన్ నావిలో పరీక్షలు ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం ఎంపికయ్యాడు ఇండియన్ నావి తాళం లో ఉద్యోగం సాధించి



ఒడిస్సా రాష్ట్రంలోనాలుగు నెలల కాలపాటు శిక్షణ పూర్తి చేసుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు స్వాగతం పలికి, శాలువా తో సత్కరించి,పూలగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బిజెపి నాయకులు ఈదునూరి కుమార్ మాట్లాడుతూ.. కొండపాక యూత్ చెడు మార్గంలో నడవవద్దని, మద్యం డ్రగ్స్ కు బానిసలు కావద్దని, మీ అమ్మానాన్న కన్న కలలు నెరవేర్చాలన్నారు. వారితో పాటు కోడిపెల్లి సతీష్, పూరెల్ల కుమార్, అంబాటి చందు, మిడిదొడ్డి మధు,కత్తి సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ లో చేరికల జోరు

- రాయిగూడెం గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నేలకొండపల్లి : పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలగం రోజురోజుకూ విస్తరిస్తోంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వరుసగా జరుగుతున్న చేరికలు కాంగ్రెస్‌కు కొత్త ఊపునిస్తున్నాయి. మూడు రోజుల క్రితం నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామానికి చెందిన 60 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా, తాజాగా సోమవారం అదే గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ చేరికలు స్థానిక నాయకుడు నంబూరి రామారావు



ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవింద రావు, కొర్లకుంట నాగేశ్వరరావు, బోయిన బ్రహ్మం, బైరు లక్ష్మీనారాయణ, సూరేపల్లి ప్రేమ్ కుమార్, సూరేపల్లి ప్రభాకర్, బోయిన సారధి, తీగ రామయ్య, లక్క తిరుపయ్య, నంబూరి నరేందర్, కోసూరి సత్యనారాయణ, కోసూరి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఖరారు..

-జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్ గౌడ్..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్1( తెలంగాణ పత్రిక).

స్థానిక ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విధంగా తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగోని సతీష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం రోజున అసెంబ్లీలో చారిత్రాత్మకంగా బీసీలకు 42 శాతం మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తదితర



మంత్రులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ గౌడ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సందర్భంగా నల్లగోని సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి పంచాయతీరాజ్ చట్టం 2018 పురపాలిక చట్టం 2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ, సవరణ బిల్లు ప్రవేశపెట్టారని, బిల్లుకు అసెంబ్లీ ఆమోదించడం ప్రతిపక్షాలు దీనికి మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## వసూల్ ఫుల్.. వసతులు నిల్..

-గ్రామపంచాయతీ అధికారుల నిర్వాహకం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ గాంధీ చౌక్ వద్ద గ్రామపంచాయతీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల దారులు ఎంతో ఆశతో వేలంలో దుకాణం దక్కించుకున్నారు గ్రామ పంచాయతీకి దుకాణాల ద్వారా ఆదాయం వస్తున్న వారికి వసతులు కల్పించడంలో గ్రామపంచాయతీ అధికారుల పూర్తిగా విఫలం అయ్యారంటూ దుకాణదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు పంచాయతీ అధికారులకు షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాల ముందు వాహనాలు నిలుపుతున్నారని అట్టి సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు రోజువారి కూరగాయల అమ్మే వ్యాపారస్తులు వారి ఇష్టానుసారం కూర్చుంటూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ఉన్నారంటూ స్థానికులు



అధికారులకు తెలియజేసిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని వాపోయారు గ్రామపంచాయతీ తై బజార్ యజమాని తన పైసల వసూల్ కు మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారు షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సమస్యలు అడుగుతే మాత్రం నాకు సంబంధం లేదంటూ చెబుతూ వారి మాటలను పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు షాపింగ్ కాంప్లెక్స్ లో ఉంటున్న వ్యాపారస్తులు ఎంతో ఆశతో లక్షల ఆదాయంతో పెట్టుబడి పెట్టి దుకాణాలు పెట్టుకుంటే వారి



ముందున్న వాహనాలు తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామపంచాయతీ పైసల వసూల్ కే ప్రాధాన్యమిస్తూ తమ గాంధీ వద్ద ఉన్న సమస్యలను పట్టించుకోవడం లేనట్టు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు కూరగాయలు అమ్మేవారిని పాత గ్రామపంచాయతీ అడుగులో స్థలంలో కూర్చో పెట్టి షాపింగ్ కాంప్లెక్స్ దుకాణల ఎదురుగా వాహనాలు నిలపకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవాలనీ అధికారులను కోరుతున్నారు.

## పీఆర్టీయూ ధర్నా కు భారీగా తరలిన దేవరుప్పుల ఉపాధ్యాయులు




దేవరుప్పుల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):

సమస్యల పరిష్కారం కోసం దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల నుంచి రాజధానిలో జరిగే ధర్నాకు భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలనే డిమాండ్ తో సోమవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో జరగనున్న మహా ధర్నా కు మండల కేంద్రం నుండి ఉపాధ్యాయులు బస్సుల్లో భారీ సంఖ్యలో వెళ్లారు. కార్యక్రమం మండల శాఖ



అద్యక్షులు అంబటి అంజయ్య సారధ్యం లో వెళ్లగా, ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతి రెడ్డి, రాష్ట్ర బాధ్యులు వనం లక్ష్మణ్ రావు, దోసపాటిశ్రీనివాస్, మదన్ మోహన్ రెడ్డి, సోమరాజు, శోభారాణి, మెతుకురాజు, బైరీ అశోక్, కిరణ్ కుమార్, రామన్న, సునీత, స్వప్న రాధిక తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు బిల్లును గవర్నర్ ఆమోదించాలి

-పార్టీల చిత్తశుద్ధిని బీసీలు గమనిస్తున్నారు
-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక )

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను పెంచుతూ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని గవర్నర్ ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు, సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం తడక కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనే కసి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉండడం పట్ల ఆ ప్రభుత్వానికి ఆ పార్టీకి హాట్సాఫ్ చెబుతున్నట్లు పర్ష హన్మాండ్లు అన్నారు , బీసీ రిజర్వేషన్ల విషయమై కొన్ని పార్టీలు గోడమీద పిల్లిలా వ్యవహరిస్తున్నాయని ఈ వ్యవహారం అంతా బీసీ సమాజం గమనిస్తుందని పర్ష హన్మాండ్లు అన్నారు, నిన్న అసెంబ్లీలో 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణ చేస్తూ 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించడం పట్ల ఈ ప్రభుత్వానికి అదేవిధంగా అన్ని పార్టీలకు బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు, 42 శాతం రిజర్వేషన్లు అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సీతక్క కొండా సురేఖ లకు సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పర్ష హన్మాండ్లు తెలిపారు, బీసీ బిల్లు గవర్నర్ ఆమోదిస్తారని బీసి సమాజం ఆశిస్తున్నదని అన్ని రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు.ఈ రిజర్వేషన్ల అంశం బీసీలకు నోటికి బుక్కలాగా దగ్గరగా వచ్చిందని దీన్ని ఎత్తగొట్టే ప్రయత్నం ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఆరు నూరైనా ఏది ఏమైనా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో సాధించి తీరుతామని పర్ష హన్మాండ్లు అన్నారు.గతంలో బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేయకపోవడం వలన బీసీలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ అగ్రవర్ణాలకు రాజ్యాధికారము దక్కిందని ప్రస్తుతం రాజ్యాధికారం వాటా దక్కాల్సింది బీసీలకేనని బీసీల జనాభా 56శాతం ఉన్నదని ఆ జనాభా ప్రకారము బీసీల వాట బీసీలకే దక్కాలని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు డిమాండ్ చేశారు, 42 శాతం రిజర్వేషన్లు అంశాన్ని మేము రాజకీయం చేయదలచుకోలేదని వేచి చూసే ధోరణిలో ఉన్నామని అన్నారు, ఇంకా నాన్చివేస్తే ఏదైనా రాజకీయ పార్టీలు అడ్డగిస్తే తెలంగాణ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు, బీసీ కులాలు, బీసీ విద్యార్థులు, బీసీ ఉద్యోగులు, బీసీ రాజకీయ నాయకులు, బీసీ మేధావుల తో జేఏసీ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా బీసీ ఉద్యమం మార్చుతామని దేనికైనా తెగిస్తామని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు కంచర్ల రాజు సీనియర్ నాయకులు చొక్కి కైలాసం, కొడం రవీందర్, సామల తిరుపతి ,దండు శ్రీనివాస్ ,ఇల్లంతకుంట తిరుపతి, బూర ఆంజనేయులు పాల్గొన్నారు.



# ముంబై లాల్ బాగ్ విఘ్నేశ్వరుని సందర్శించిన







-బోర్డు సీఈఓ మధుకర్ నాయక్
-శాలువాతో సన్మానించిన: జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్01 తెలంగాణ పత్రిక :

న్యూ బోయినపల్లి విద్యా గణపతి ఆలయ ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముంబై లాల్ బాగ్ విఘ్నేశ్వర మండపాన్ని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ సందర్శించి పూజలు చేసారు.మండపం నిర్వాహకులు. బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సీఈఓ కు ఘన స్వాగతం పలికారు.పూజ అనంతరం సీఈఓ ను శాలువాతో సత్కరించి ప్రసాదము ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుకుమార్ గౌడ్,రాము గౌడ్,నాగరాజు, జంపన పవన్,మునిరాజు తదితరులు పాల్గొన్నారు..

గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న జంపన ప్రతాప్...

బోయిన్ పల్లి ఒకటోవార్డు,ఆరోవార్డులోని టిటిడి వేదాంతి సాంస్కృతిక కళాశాల, అయ్యప్ప కాలనీ,కృష్ణా రెడ్డి నగర్, సంజీవయ్య సొసైటీ గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలో పాల్గొన్న బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు.. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు..

# గణేష్ మండపాలను దర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు

-నూతన అధ్యక్షుడు మేకల దయానంద్‌కు ఘన సన్మానం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక

వినాయక చవితి పర్వదినం సందర్భంగా పటాన్చెరు టౌన్ గోనెమ్మ బస్తీలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోనెమ్మ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపీని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే గోనెమ్మ బస్తీ నూతన అధ్యక్షుడు మేకల దయానంద్‌ను ఎంపీ రఘునందన్ రావు శాలువతో సత్కరించారు. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయికోటి రాజు, కాసాల సుధాకర్, గుండమ్మల రాజు, నాయకోటి భూపాల్, కరుణాకర్ వెంకటేష్, మహేష్, మల్లేష్, దత్తు, యూత్ అసోసియేషన్ సభ్యులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.





# భద్రత భరోసా లేని సిపిఎస్ రద్దు కోసం నల్ల బ్యాడ్జీలతో నిరసన

-మేనిఫెస్టోలో చెప్పినట్లుగా సిపిఎస్ ను రద్దు చేయాలి
-పాత పెన్షన్ విధానం అమలు చేయాలంటూఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన
-సిపిఎస్ వద్దు, ఓ పి ఎస్ కావాలి
-సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం ఉపాధ్యాయుల నిరసన

కోదాడ : సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక )

సెప్టెంబర్ 1, పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ సారధ్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ప్లే కార్డులతో సిపిఎస్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు బడుగుల సైదులు పాల్గొని మాట్లాడుతూ.మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం భద్రత, భరోసా లేని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దశలవారీగా వివిధ రూపాలలో నిరసన ,ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల భవిష్యత్ సంక్షేమం కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు , అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యతనీ తెలిపినారు. న్యాయబద్ధమైన పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అమలు చేయాలని కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఓ పి ఎస్ ఉపాధ్యాయ మిత్రులు మద్దతు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ సిపిఎస్ ఉపాధ్యాయులు జానకిరామ్, వేణు కుమార్, రవి, శ్రీనివాసరావు, అశోక్ గౌడ్, ఇందిర, విజయ, సురేష్,జానీ, ధర్మ, ఆదిల్, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల 42 శాతం బీసీ రిజర్వేషన్లు లో వర్గీకరణ చేయాలి

-కురిమెల్ల శంకర్
-టీ జేఎంయూ జిల్లా అధ్యక్షులు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 01 సెప్టెంబర్( తెలంగాణ పత్రిక)



స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42శాతం బీసీ బిల్లు వర్గీకరణ ఊసే లేకుండా ఉండడం అన్యాయం. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో 42 శాతంతో పాటు ఉప వర్గీకరణ చేపడతామని ప్రభుత్వ హామీ ఇచ్చింది కానీ. ఈరోజు ప్రవేశపెట్టిన బీసీ బిల్లు లో వర్గీకరణ(ఏ,బి,సి,డి) మాటే లేకపోవడం తీవ్రంగా నిరసిస్తున్నాము. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం వర్గీకరణ కూడా చేపడతామనేటువంటి వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

# 50% బీసీ రిజర్వేషన్ అయ్యేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తాం

-బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ -

కోదాడ : సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)



50 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు బీసీ ఉద్యమ పోరాటాన్ని కొనసాగిస్తాం ఇదే బీసీల ఆఖరి ఉద్యమ లక్ష్యం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లులకు బిల్లు ఆమోదించడం అభినందనీయమని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఆర్ కృష్ణయ్య బడుగు బలహీన వర్గాల పోరాట ఫలితమే నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాధికార సాధన కోసం బీసీలంతా ఐక్యం కావాలి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బీసీ బిల్లుకు జీవో జారీ చేయడం అభినందనీయమని దానికి ఎవరైనా కోర్టుకు వెళ్లిన వారి ఇళ్లను ముట్టడించి రాజకీయ సమాధి చేస్తాం అని ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

# కల్లూర్ లో వరి పంట పొలాలు పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్, మాజీ జెడ్పిటిసి



పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1

పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో వరద ప్రభావంతో మంజీరా నది పక్కన ఉన్న వరి పొలాలు పూర్తిగా ఇసుకమేటలతో నిండిపోయాయి గత నాలుగైదు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో నది ప్రహవం ఎక్కువ కావడంతో పంట పొలాలు నీట మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కల్లూరు గ్రామంలో వరదల్లో వారి పంటలు నీట మునిగాయని సమాచారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంట పొలాలను మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ.... వరి పంట పొలాలను వ్యవసాయ అధికారుల చేత సర్వే జరిపి ప్రభుత్వానికి నష్టపోయిన రైతుల జాబితాను అధికారులకు చేత నివేదిక సమర్పిస్తామని మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ రైతులకు భరోసా ఇచ్చారు అయిన వెంట పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మేత్రి నాగేష్ ఏఎంసి డైరెక్టర్ శ్రీకాంత్ చాంద్ పాషా కల్లూరు నాయకులు శ్రీనివాసరెడ్డి పీర్ గొండ బస్వాంత్ పటేల్ హనుమాన్లు మల్లప్ప అంజన్న కిరణ్ నాగేశ్వరరావు రైతులు తదితరులు ఉన్నారు.

# బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ జాబిశెట్టి, నాగప్రసాద్.

కోదాడ : సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక )



గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాబి శెట్టి నాగప్రసాద్ మాట్లాడుతూ జనాభా ప్రతిపాదిక ప్రకారం రాజకీయంగా ఉద్యోగ, విద్య విషయాలలో రిజర్వేషన్లు ఉండాలని ఎన్నో సంవత్సరాల నుంచి కలలు కన్నా బిసి వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కుల గణన చేసి,రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం బీసీ కులాల ప్రజలు న్యాయం జరిగేలా ఉన్నందున హర్షించదగ్గ విషయమని,బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం, ఆమోదించటం మరియు ఈనాడు స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీసీలకు 42 శాతం కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేయటం, ఈ ప్రక్రియ ద్వారా బీసీ కులాలకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలుగుతుందని రాజకీయంగా బీసీ కులాల ప్రజలకు న్యాయం జరిగేలా విశేషంగా కృషిచేసిన. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు మంత్రివర్యులు కెప్టెన్ నలమాద, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి లకు బీసీ కులాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు కావ్య




**పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)**

ఓదెల మండలానికి చెందిన సూరం కావ్య సీనియర్ జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి మహిళలల సీనియర్ బేస్ బాల్ పోటీలలో పెద్దపల్లి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన సూరం కావ్య మంచి ప్రతిభ కనబరిచి ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 2 వరకు మహారాష్ట్రలోని అమరావతి లో జరిగే 38వ సీనియర్ జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా బేస్ బాల్ ప్రధాన కార్యదర్శి భాష బోయిన వాసు, బేస్ బాల్ కోశాధికారి రంగు తిరుపతి,కోచ్ పుట్ట అనూష అభినందించారు.

## విఘ్నాధిపతికి ఘనంగా యుగంధర్ రెడ్డి పూజలు



**కూకట్‌పల్లి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)**

బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటైన వినాయకుడిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యంలో ఏటా ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. కాలనీవాసులు కలిసిమెలిసి నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆయన సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానిక్యాపూర్ గ్రామంలో ఆరోగ్య శిబిరం

**భీమదేవరపల్లి మండల ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1**





భీమదేవరపల్లి మండలంలోని మానిక్యాపూర్ గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఇటీవల జ్వరాలు పెరుగుతున్నందున, చుట్టుపక్కల చెత్త, నిల్వ నీరు లేకుండా పరిశుభ్రత పాటించాలని వైద్యులు సూచించారు. జ్వరం ఉన్న వారిని గుర్తించి ఆర్‌డీటీ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అలాగే వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీబీపీ, డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే ఇంజెక్షన్లు, ఐవీ ఎఫ్ వంటివి పెట్టి రోగులను మానిటర్ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ప్రజలు ఈ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని, అవసరం లేకుండా ప్రైవేట్ ఆసుపత్రుల్లో డబ్బులు ఖర్చు పెట్టవద్దని కూడా సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీనా, డాక్టర్ దినేష్, సూపర్‌వైజర్ వాణి, ఏఎన్‌ఎమ్ రఫత్ పాల్గొన్నారు.

## యువసేన యూత్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు మహాఅన్నదాన ప్రసాదం

**మేడిపల్లి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1:**



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన యువసేన యూత్ ఆధ్వర్యంలో గత 3 సంవత్సరల లాగే ఈ సంవత్సరం కుడా గణపతి నవరాత్రులు సంధర్భంగా యూత్ సభ్యులు మహాఅన్నదాన కార్యక్రమం చేయాలని ఆకలితో అలమటించే వారికి భోజనం పెట్టడం ఎంత గొప్ప అనుభూతి మాటల్లో చెప్పలేం.అన్నదానం ఎంతో ఉత్కృష్టమైంది దివ్యాంగులకు , కుటుంబాలకు దూరమైన వృద్దులకు , అనాథలకు అన్నదానం చేయాలని అని భావించి జగిత్యాల జిల్లా లోని భగినీ నివేదిత సేవ సమితి లో అనాధ పిల్లలకు తోచినంత సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లలతో కలిసి యూత్ సభ్యులు భోజనం చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు పాల్గొనారు...

## కాలేశ్వరం అవకతవకలపై సిబిఐ విచారణ స్వాగతిస్తున్నాం

**-విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1**



ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోవడానికి బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలు కారణం రెండు పార్టీలు నైతిక బాధ్యత వహించాలి.బిజెపి బిఆర్ఎస్ పార్టీ వారు రెండు నాలుకల ధోరణి వీడి ఇప్పటికైనా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లపై పోరాడాలి.బిఆర్ఎస్ బిజెపి పార్టీ వారు శాసనసభలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవిధంగా మాట్లాడారు దానికి కట్టుబడి రిజర్వేషన్ అమలు కావడానికి తోడ్పడాలి.ఒకవేళ బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగినట్లయితే హిందూ బీసీలకు 36.2 శాతం ముస్లింలకు 5.8 శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తుంది.42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లుకి ఆమోద ముద్ర వేయవలసిన బాధ్యత గవర్నర్ పైన ఉన్నది.కాలేశ్వరం అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణకు అప్పగించిన నిర్ణయాన్ని హర్షిస్తున్నాను.సిట్ లేదా సిబిసిఐడి విచారణకు అవకాశం ఉన్నప్పటికీ అవి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే సంస్థలు.పారదర్శకత కోసం వాటిని వాడకుండా సిబిఐకి అప్పగించడం రాష్ట్ర ప్రభుత్వ నిజాయితీని సూచిస్తుంది.రాజకీయ కక్షపూరిత నిర్ణయం తీసుకోవాలనుకున్న సిట్ లేదా సిబిసిఐడి కి అప్పగించే అవకాశం ఉండేది. కానీ అపోహలకు తావు లేకుండా పారదర్శకత కోసం సిబిఐకు అప్పగించడం హర్షణీయమని భావిస్తున్నాను. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.ఆర్.టీ.యూ.జిల్లా కార్యవర్గం ఎన్నిక

**పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)**





పెద్దపల్లి జిల్లా పీ.ఆర్.టీ.యూ. తెలంగాణ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాతూరి రాజిరెడ్డి,పరిశీలకులు రాజేశ్వరయ్య చారి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా చొల్లేటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా పులిపాక కిషన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.డిఎస్సీ 2003 ఉపాధ్యాయ,ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,సీ.పీ.ఎస్.రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని,పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని సమావేశంలో తీర్మానించారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు పలువులు సంఘం నాయకులు,సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జాడి మహేష్, నర్సింగరావు,గోపాల్,దేవేందర్, ప్రభాకర్,సంజీవ రెడ్డి,జయేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో బండి సంజయ్ చిత్రపటానికి పలాభిషేకం

**-మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జాతీయ ప్రధాన కార్యదర్శి స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కురిసినటువంటి అతి భారీ వర్షాలకు వరదలో చిక్కుకున్న రైతులను కాపాడడానికి బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రులతో చరవాణిలో మాట్లాడి 4 చాప్టర్ లను ఏర్పాటు చేసి వారిని కాపాడడంతో పాటు వరదలో చిక్కుకున్న రైతులను కాపాడడంతోపాటు వరద ప్రభావానికి కొట్టుకుపోయిన నాగయ్య అనే రైతు కుటుంబానికి తన వంతు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఎగువ మానేరు వరద ప్రభావానికి పొలం నష్టపోయిన రైతులకు తన వంతు సహాయంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కు పది లక్షల రూపాయలను మంజూరు చేసినందుకుగాను మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మండల ప్రజల తరఫున భాజాప మండలం శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శులు మలేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి లక్ష్మీపురం రాజుగౌడ్



డాక్టర్ సత్యనారాయణ దుంపటి ఎలేందర్ నాగరాజ్ గౌడ్ బోయన్న గారి శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ నర్సింలు పూల్యా నాయక్ సత్యనారాయణ శ్రీనివాస్ చారి దేవేందర్ నాయక్ రాజిరెడ్డి భాస్కర్ నాయక్ రమేష్ రాజు రవీందర్ నరేష్ రాజు వెంకటేష్ .మధు రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల క్షీరాభిషేకం

**దేవరుప్పుల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):**




మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ శ్రేణులు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దేవరుప్పుల మండల బీసి సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా, అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం చరిత్రాత్మకమన్నారు. ఈ బిల్లుల ఆమోదానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జనాభా వాటా ప్రకారం బిసిలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆశయాలను నెరవేర్చే క్రమంలో మంచి పరిణామం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ బిసి రిజర్వేషన్ చెంపపెట్టు అన్నారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు బిసి రిజర్వేషన్ కు వ్యతిరేకమని, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ ను ప్రకటిస్తే బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బిసి రిజర్వేషన్ ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార, మండల ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్,మహ్మద్ గులాం రసూల్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల నాయకులు ఓడపల్లి రవీందర్, రెడ్డి రాజుల రమేశ్, పారుపల్లి శ్రీనివాస్, వంగ దశరథ, మద్ది శ్రీను, అంజయ్య, రవి, భాస్కర్ ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**భిక్నూర్, సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక ) :**









భిక్నూర్ లో భారీ వర్షాలతో నివాస గృహాలు దెబ్బతిని నిత్యవసరవస్తులు పాడుయినటువంటి పాత హరిజన వాడ, డబుల్ బెడ్ రూమ్ కాలనీ, పోచమ్మల గల్లి లలోని 250 కుటుంబాలకి భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ గారు మాట్లాడుతూ భిక్కనూరు పట్టణంలో భారతి ఫౌండేషన్ గత సంవత్సరాలు కాలంగా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన ఈ భారతి ఫౌండేషన్ ముందుంటుంది.అలాగే ఈ వర్షం బారిన పడి దెబ్బతిన్నవంటి కుటుంబాలకు పాలు, బిస్కెట్ పాకెట్స్, పంచదార ఇవ్వడం కాక, ఈరోజు కూడా సుమారు 250 కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం అనేది చాలా అభినందనీయమని తెలిపారు. అలాగే ప్రముఖ న్యాయవాది శ్రీధర్ మాట్లాడుతూ భారత్ ఫౌండేషన్ సేవలు మునుముందు కూడా ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ బికనూర్ పట్టణంలో ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి తీర్చాలని అలాగే ఇలాంటి మంచి కార్యక్రమంలో మా మమ్మల్ని కూడా భాగస్వామ్యం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి ఫౌండేషన్ ఫౌండర్ న్యాయవాది రాజబాబు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడికొండ మల్లేశం, దేవిశెట్టి శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, సిద్ధారెడ్డి,శ్రీకాంత్, కళ్యాణ్, సందీప్,తేజ,విష్ణు, వేణు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# 'స్థానిక' ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ**

**మంగపేట,సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది ఎ హామీలను పూర్తిగా ప్రజలకు అందించకుండా కాలయాపన చేస్తుంది ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన ఎజెండాగా



పోరాటం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వాడ వాడానా పల్లె పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను వివరిస్తూ మహిళకు నెలకు 2500 వందలు రూపాయలు సబ్సిడీ గ్యాస్ ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం ఎటుపోయినవి అని, అలాగే తులం బంగారం, మహిళలకు స్కూటీలు, యూరియా కొరత, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసన్ని, ప్రజలకు వివరించాలి,ఈ మోసపూరిత గ్యారంటీ హామీ పథకాలు ప్రజలకు వివరిస్తూ అలాగే తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు అభివృద్ధి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇప్పుడు వచ్చిన ఎన్నికలు మన కొరకు ఈ అవకాశాన్ని వదులుకోకుండా స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆదేశాలు పాటిస్తూ మండలంలో 25 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చెయ్యాలి అని కార్యకర్తలను కుడుముల లక్ష్మీనారాయణ కోరారు.

# ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన హనుమాండ్ల జయశ్రీ

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1:**

ఈ సందర్భంగా హనుమాండ్ల జయశ్రీ మాట్లాడుతూ వార్డు సభలు వార్డులలో నిర్వహించి డబల్ బెడ్రూం లబ్దిదారుల పేర్లను వార్డు ఆఫీసర్లు చదవడం జరిగింది. ఇందులో గతంలో డబల్ బెడ్రూం ఎంపిక పూర్తయిన తరువాత తిరిగి మళ్ళీ కొంత మంది దరఖాస్తు దారులను ఎంక్వైరీ చేయడం జరిగింది. వారి పేర్లు తిరిగి మళ్ళీ ఒక్కసారి మీసేవ ద్వారా దరఖాస్తు అవకాశం కల్పించగ అప్పుడు అప్లై చేసుకున్న వారిని ఎంక్వైరీ చేయగా వారికి సంబందించిన పేర్లు కూడ మొన్న నిర్వహించిన వార్డు సభ లిస్ట్ లో ఒక్కటి కూడ రాలేదు, డబుల్ బెడ్రూం ఇంటి కింద కోల్పోయిన వారికి ఇప్పటికి రెండు సార్లు ఎంక్వైరీ చేయడం జరిగింది. ఈ





లబ్దిదారుల పేర్లు కూడ ఇవ్వలేదు మొన్న 1084 దరఖాస్తులు ఎంక్వైరీ చేసిన అదికారులు కొంత మంది దరఖాస్తు దారుల ఇంటికి వెళ్ళకుండా కేవలం ఫోన్ చేసి వస్తున్నామని చెప్పి ఇంటికి వెళ్ళి ఎంక్వైరీ చేయలేదు. ఈ రకంగా అర్హులైన 100 శాతం ఉన్న వారికి కూడ పేర్లు రాలేదు. వార్డు సభలలో కేవలం అబ్దిదారుల పేర్లు ఇవ్వటం జరిగింది.కాని లబ్ధిదారులను అనర్హులుగా ఎందుకు ప్రకటించారనే వివరాలు కలిగిన లిస్టులు మాకు ఇవ్వకపోవడంతో మేము వారికి ఎందుకు అనర్హులో చెప్పలేక పోతున్నాము. కావున ఆ లిస్టును మాకు ఇవ్వగలరు.ఇందిరమ్మ స్థలాలు డబుల్ బెడ్రూం కింద పోయిన వారి అర్హుల జాబితాను ప్రకటించగలరు.గతంలో రెండు సార్లు ఎంక్వైరీ చేసిన వారి వివరాలు లేనట్లయితే తిరిగి వారి ద్వారా అప్లికేషన్లు స్వీకరించి వెంటనే ఎంక్వైరీ చేయించి లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని జగిత్యాల పట్టణ డబల్ బెడ్రూం లబ్దిదారుల అందరి పక్షాన నా మనవి అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## వినాయక మండపల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక**

రామచంద్రపురం డివిజన్ వర్తక సంఘం మరియు భారతి నగర్ డివిజన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతున్నాయి. శ్రద్ధాభక్తులతో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథుడిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పలు వినాయక మండపాలను సందర్శించారు. ఎల్.ఐ.జీ వివేకానంద పార్కు, బొంబాయి కాలనీ, ఫెన్సింగ్ ఏరియా, ఓల్డ్ ఎం.ఐ.జీ పార్క్‌లలో కొలువుదీరిన మహాగణపతిని ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం పొందారు. స్థానిక భక్తులతో కలిసి పూజల్లో పాల్గొని, సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని గణనాథుని



ప్రార్థించారు.తరువాత స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. భక్తులతో భోజనం చేస్తూ వారితో సన్నిహితంగా



మాట్లాడి, గణనాథుడి కృపతో అందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో భాగంగా జరుగుతున్న ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు ప్రజలను మరింత ఏకతాటిపైకి తీసుకువస్తాయని సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.

# సమగ్రత కుటుంబ సర్వే వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్





**-రాథోడ్ సందీప్ (NHRC, అదిలాబాద్ జిల్లా)**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 01 :-**

గత 8 నెలల కింద నిర్వహించిన సమగ్రత కుటుంబ సర్వేలో వందలాది ప్రైవేట్ డేటా ఆపరేటర్లు తమ వ్యక్తిగత పనులను పక్కనబెట్టి ప్రతిరోజూ హాజరై కష్టపడి డేటా ఎంట్రీ పనులు పూర్తి చేశారు. అయితే సర్వే పూర్తై ఎనిమిది నెలలు గడిచినా, ఇప్పటివరకు వారికి గౌరవ వేతనాలు అందలేదు. ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి) వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ మాట్లాడుతూ.. 8 నెలల కింద జరిగిన సర్వేలో ఆపరేటర్లు చేసిన కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి, గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. అలాగే ఇచ్చోడ మండలం జల్దా



గ్రామపంచాయతీ పరిధిలో శానిటేషన్ లోపం, డ్రైనేజీ సమస్యలు, తాగునీటిలో అధిక ఫ్లోరైడ్ సమస్యల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆపరేటర్ల కష్టాన్ని గుర్తించి వేతనాలు విడుదల చేయడం, గ్రామ సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వం బాధ్యత" అని రాథోడ్ సందీప్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాదవ్ అర్జున్, రాథోడ్ పృథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది.

# కమానుపూర్ ఎస్.ఐ.వేధింపుల నుండి రక్షించండి

**-భూతగాదా కేసులో బెదిరింపులు..**

**-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు..**

**పెద్దపల్లి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక**

న్యాయస్థానం పరిధిలో పెండింగులో ఉన్న భూతగాదా కేసులో జోక్యం చేసుకొని తమను వేధింపులకు గురిచేస్తున్న కమానుపూర్ ఎస్.ఐ.కొట్టె ప్రసాద్ నుండి తమను రక్షించాలని కోరుతూ,బాధితులు సోమవారం కలెక్టరేటులో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును పరిశీలించిన అదనపు కలెక్టరు వేణు పెద్దపల్లి డి.సి.పి.తో ఫోనులో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసినదిగా సూచించారు.అనంతరం మీడియాతో,బాధిత భార్యా భర్తలు





గుమ్మడి హైమావతి-శ్రీనివాస్ మాట్లాడుతూ,కమానుపూర్ ఎస్.ఐ.తమ వ్యతిరేక పార్టీతో కుమ్మక్కై మాకు చెందిన ఆస్థులను బలవంతంగా ఇతరులకు కట్టబెట్టాలని చూస్తున్నాడని వాపోయారు.కేసు న్యాయస్థానంలో ఉందని చెప్పినప్పటికీ వినకుండా తమపై దౌర్జన్యం చేసి ఇంటికి తాళం వేసాడని కన్నీళ్ళ పర్యాంతమయ్యారు.ఎస్.ఐ. వేధింపులను భరించలేక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా,నాపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ మరి కొంతమందితో కలిసి పొలాన్ని ధ్వంసం చేయించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.తనతో పెట్టుకుంటే కేసుల్లో ఇరికించి జైలుకు పంపిస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితులు అదనపు కలెక్టరుకు మొరపెట్టుకున్నారు.తమ పొలంలో నిల్వ పోసిన ధాన్యాన్ని విక్రయించేలా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయవలసినదిగా అధికారులను వారు కోరారు.

## మెరిట్టోరియాస్ అవార్డు గ్రహిత యంపిడిఒ గుండె బాబును చిరు సత్కరించిన గూడూరు యువత

**-యువత ఎల్లప్పుడూ సేవా దృక్పథంతో ముందుండాలి - గుండె బాబు**



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(సెప్టెంబర్1 )**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం యువకులు మండల అభివృద్ధి అధికారి గుండె బాబును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో తను విధినిర్వహణలో భాగంగా మండల అభివృద్ధి అధికారిగా తన విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి తన సేవలు అందించడంలో అహర్నిశలు కృషి చేస్తుండడంతో ప్రభుత్వం గుర్తించి ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి గుండె బాబుకు బహుమానంగా మొక్కను ప్రధానం చేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలపారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ డైరీ రిపోర్టర్ కుమ్మరి ప్రకాష్, మాజీ ఉప సర్పంచ్ పాక కుమారస్వామి, నద్దునూరి సదానందం , కుమ్మరి శ్రీకాంత్, కుమ్మరి రాజేందర్, గాజుల చింటూ పాల్గొనడం జరిగింది.

## యూరియా కొరత సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**-ప్రజా కవి, గాయకుడు సురేష్ మహాజన**

**దేవరుప్పుల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):**

రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజా కవి, గాయకుడు సురేష్ మహాజన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం దేవరుప్పులలో ఆయన మాట్లాడుతూ యూరియా కొరత వల్ల నిరుపేద రైతాంగం అత్యంత



ఇబ్బందులకు గురవుతుందన్నారు. పండించిన పంటకు పెట్టుబడి అందక తల్లడిల్లుతున్నారన్నారు. దేశానికే అన్నం పెట్టే రైతన్నకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సున్నం పెడుతున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యకు పూర్తి బాధ్యతను వహించాలన్నారు. సమస్యను పరిష్కరించి రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడిచిన అమలుపరచకపోవడం శోచనీయమన్నారు. బిజెపి ప్రభుత్వం యూరియా సమస్యకు తక్షణ పరిష్కారం చేయాలన్నారు. పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు.

## గణపతి నిమజ్జనం కొరకై స్థలాన్ని పరిశీలించిన వివిధ పార్టీల నాయకులు

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1 :**

ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని గణపతి నిమజ్జనం కొరకై పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు చెరువు కట్టపై తలాని పరిశీలించారు ఈ సందర్భంగా



పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ ఎస్సై నరేందర్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా గణపతి నిమజ్జనం సాంప్రదాయపద్ధంగా నిర్వహించుకోవాలని వారు నిర్వాహకులకు సూచించారు వారితోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రైమతుల్లా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్ బిజెపి నాయకులు మండ్ల సూరి బోరెల్లి రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ అధ్యక్షులు నల్లగొండ శ్రీను నాగేశ్వరరావు గడ్డమీద అశోక్ రామకృష్ణ తోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు, వీధిదీపాల గురించి కమిషనర్ కి వినతి

**సదాశివపేట,సెప్టెంబర్ 1,(తెలంగాణ పత్రిక) :**

పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ 6 వ వార్డులో రోడ్లు మరమ్మతులు, విధిదీపాలు గురించి సోమవారం మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో కృష్ణ నగర్ కాలనీ



వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కాలనీలో రోడ్లు గుంతల మయంగా మారడంతో వినాయక నిమర్జనం ఊరేగింపులో ఇబ్బంది కలుగుతుందన్నారు. సిద్దాపురం గౌని లోని ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయింది అన్నారు. కాలనీలో గత మూడు నెలలుగా కొన్ని వీధి దీపాలు వెలగడం లేదన్నారు. వెంటనే వీధి దీపాలు, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్, సగం రాములు, మంబిగారిఆంజనేయులు, బోయిని జగదీష్, చందు, నీలకంఠం తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## కార్పొరేటర్ ముద్దం నివాసంలో అన్నదానం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన ముద్దం నరసింహ యాదవ్ కుటుంబం

-పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక : వినాయక చవితి సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఇంట్లో ఆవరణ లో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సోమవారం కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ రెండు వేలమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో 119 డివిజన్ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు..

## రైసింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

లక్షెట్టిపేట, సెప్టెంబర్01(తెలంగాణ పత్రిక): లక్షెట్టిపేట మండలం లోని అంకతిపల్లి లో శ్రీ సిద్ధి వినాయక భక్తమండలి రైసింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి ముందు ముందు గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లక్షెట్టిపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోచకుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అరిగెల చందు, గ్రామ ప్రజలు, రైసింగ్ స్టార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.తదనంతరం పోచకుమార్,



చందు మాట్లాడుతూ మొదటి పూజ అందుకునే విగ్నేశ్వరుణ్ణి భక్తి తో పూజిస్తే, అన్ని శుభలు జరుగుతాయాని, గ్రామ పంచాయతీ ప్రజలందరూ ఆరోగ్యంగా,సంతోషంగా ఉండాలని గణేశున్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

## ఖబర్దార్ నా కొడుకుల్లారా..మా జాతిని అవమానపరిస్తే నాలుకలు కోస్తాం..

-అజ్మీరా భాస్కర్ నాయక్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో అజ్మీర భాస్కర్ ఆదివాసిల హక్కుల కోసం మాట్లాడుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెలివి లేని తెల్లం వెంకట్రావు, బిజెపి మాజీ ఎంపీ సోయిలేని సోయం బాపూరావు వైఖరిని మార్చుకోవాలి తెలంగాణలో ఎస్టీ జాబితా నుంచి మూడు వర్గాలను లంబాడి బంజారా సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ సోయం బాపూరావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఆదివాసి నాయకులు సాటి ఎస్టి కులాల మీద కుట్రలను మానుకోవాలని అదేవిధంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడాలని హితవు పలుకుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి న్యాయ నిపుణులను సంప్రదించి ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలనే పిటీషన్ ను సుప్రీంకోర్టు కొట్టి వేసేటట్లు సుప్రీంకోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం కలగ చేసుకోవాలనీ కోరారు ఈ కార్యక్రమంలో అజ్మీరా భాస్కర్ నాయక్ ,భూక్యా విఠల్ నాయక్, అజ్మీరా బాల్య నాయక్,మూడ్ అంబర్ నాయక్, అజ్మీరా భీమ్లా నాయక్, అజ్మీరా రాజు నాయక్ తో పాటు యూత్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## గుమ్మడిదలలో మండల స్థాయి SGF గేమ్స్ నేటి నుండి ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక గుమ్మడిదల ఎంఈఓ డి. రాంబాబు ఆధ్వర్యంలో మండల స్థాయి SGF క్రీడా పోటీలు సెప్టెంబర్ 2 నుండి 4వ తేదీ వరకు శ్రీ వివేకానంద హైస్కూల్, గుమ్మడిదలలో జరగనున్నాయి.వాలీబాల్, కబడ్డీ, కోకో ఆటలలో అండర్-14 మరియు అండర్-17 విభాగాలకు సంబంధించిన పోటీలు నిర్వహించబడతాయి. ఈ గేమ్స్‌లో గుమ్మడిదల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొననున్నారు.

## రేవూరి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించిన

-ఏ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిడి అంజన్ రావు

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక : వరంగల్ జిల్లా సంగెం మండలం జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని తీగరాజుపల్లి గ్రామ రైతు వేదిక నందు ఏవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సంగెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిడి అంజన్ రావు హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారిచే నిర్వహించబడిన రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున గ్రామ నాయకులు యూత్ నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది దాకారక్తదానం చేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోలేటి మాధవరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్ సంగెం మండలం మైనార్టీ అధ్యక్షులు ఎండి పాషా గోదాసి చిన్న తీగరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందికొండ వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా నాగ మురళి ఉపాధ్యక్షులు ఇటుకల రాములు సంగెం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికొండ సన్నీ తీగరాజుపల్లి యూత్ అధ్యక్షులు రంగరాజు మహేష్ చంద్ర నాయకులు వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి కిషోర్ యాదవ్ జగన్నాథ చారి నాయకులు బత్తుల బక్కయ్య గజ్జల



ఎలియా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కత్తి నరేష్ ఇటికాల పవన్ ఇటికాల రంజిత్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

-ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం

-వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01: శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 01-09-2025 నుండి 30-09-2025 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో



కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ అన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

మంగపేట,సెప్టెంబర్ 01(తెలంగాణ పత్రిక) ఎంపీపీ ఎస్ ఓల్డ్ బ్రాహ్మణపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర రాజేందర్ అధ్యక్షతన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్టేషనరీస్ ను ఘనంగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు అవసరాలు ఉన్నాయని సామాజిక వేత్త,సోషల్ వర్కర్, అయిన కర్రీ రామ్మోహన్ ని సంప్రదించగా వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ కు ఈ విషయం చెప్పగా మునిగాల రాకేష్ తన స్నేహితుడు అయినట్టువంటి వెంకట్ సుశాంత్ పిప్పళ్ల



యూఎస్ఏ (ఎన్ఆర్ఐ) కి ఈ విషయం తెలియచేయగానే తన పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు 3000/- విలువచేసే స్టేషనరీస్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ద్వారా అందజేశారు.. తదుపరి ఉపాధ్యాయులు పిల్లలు, పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు గ్రామ నాయకులు, సుశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారి సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ , ప్రధానకార్యదర్శి కోడెల నరేష్ , రాకేష్ లు మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి శుభకార్యాలు జరుపుకునేవారు మా ఈ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి సహకరించినచో ఇలాంటి బీదవారికి మీ పేరు మీద ఎన్నో కారిక్రమాలు చేపడతామని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు మాకు సహకరించే దాతలందరికి పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మీ మొబైల్ పోయిందా ఆందోళన చెందవద్దు.తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి







-సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా 25 లక్షల విలువగల 167 మొబైల్ ఫోన్లు రికవరి, బాధితులకు అందజేత.

-జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్01 (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో మొబైల్ ఫోన్ కీలక పాత్ర పోషిస్తోందని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు, కాంటాక్ట్స్ వంటి అనేక ముఖ్యమైన సమాచారం ఫోన్లలో నిల్వ ఉంటుందని గుర్తుచేశారు. ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ప్రజలు ఆందోళన చెందకుండా తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలని, అలాగే వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో ఇటీవల పోగొట్టుకున్న 25 లక్షల విలువ గల 167 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 1 కోటి 89 లక్షల విలువ గల మొత్తం 1264 ఫోన్లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందించడం జరిగినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు తమ ఫోన్లు తిరిగి రావడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు. ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ – సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా పోయిన ఫోన్లను గుర్తించడం చాలా సులభమని వివరించారు.ప్రతి పోలీస్ స్టేషన్లో.సి.ఈ.ఐ. ఆర్ పోర్టల్ కొరకు అధికారులను నియమించి, శిక్షణ ఇచ్చామని తెలిపారు. సి.ఈ.ఐ.ఆర్.గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఫోన్ పోయినప్పుడు నిర్లక్ష్యం చేస్తే వ్యక్తిగత సమాచార దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.దొంగిలించిన ఫోన్లను నేరాలకు ఉపయోగించే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సి.ఈ.ఐ.ఆర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనే ముందు తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని తెలిపారు. ఎవరికైనా ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.మీ వీక్ పాస్‌వర్డ్ వల్ల మీ ఫోన్ సులభంగా అన్‌లాక్ చేయబడుతుంది బ్యాంకింగ్ యాప్‌లు, యూ.పీ.ఐ వాట్సాప్ వంటి యాప్‌లలోని డేటా మరియు ఆర్థికంగా దోచుకోబడుతారు. మీ మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు కలసి మీ యూ.పీ.ఐ పేమెంట్ చెలింపులు జరగకుండా చేయమని తెలియజేయాలి. ఈ సందర్భంగా మొబైల్ ఫోన్ రికవరీలో సాంకేతిక నైపుణ్యం చూపిన ఐటీ కోర్ టీమ్ కానిస్టేబుల్స్ విజయ్, వెంకట్ గౌడ్, మహేందర్ గౌడ్, అలాగే వివిధ పోలీస్ స్టేషన్లలో సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా విశేష ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ , ఐటీ కోర్ సిబ్బంది,సి. ఈ.ఐ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఘనంగా గణేశుని నిమర్జనం...

**-కల్వకుర్తి సిఐ నాగార్జున, ఎస్ఐ మాధవ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి).

కల్వకుర్తి పట్టణంలోని వై.ఆర్.యం. జూనియర్,డిగ్రీ కళాశాలలో గణేష్ నిమజ్జనం మరియు ఉట్లు కొట్టె కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కల్వకుర్తి పట్టణంలోని వై.ఆర్.యం.జూనియర్, డిగ్రీ కళాశాలలో గణేష్ నిమజ్జనం మరియు ఉట్లు కొట్టె కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ సిఐ నాగార్జున గారు, ఎస్సై మాధవరెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరస్పాండెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సదానందం గౌడు, లెక్చరర్స్ ,విద్యార్థులు ముఖ్య అతిథులకు ఘనంగా చప్పట్లతో స్వాగతం పలికారు.

విద్యార్థులు విద్యా విజ్ఞానంతో పాటు భగవంతుని



యొక్క ఆశీస్సులు పొంది అనుకున్న సక్సెస్ను సాధించాలని సిఐ నాగార్జున సందేశం ఇచ్చారు .అనంతరము ఉట్ల కార్యక్రమాన్ని తాడు గుంజి ప్రారంభించారు. ఉట్లు కొడుతున్న క్రమంలో విద్యార్థులు ఆహ్లాదకరంగా సప్పట్ల సందడిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించడం జరిగింది .గర్ల్స్ విభాగంలో అంకిత ,బయాస్ విభాగంలో పవన్ ఉట్టి కోట్టి సక్సెస్ అయ్యారు .అనంతరం కళాశాల కరస్పాండెంట్ రాజేందర్,



ప్రిన్సిపాల్ సదానందం గౌడు లెక్చరర్స్ ముఖ్య అతిథులను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాదయ్య, బాలరాజ్, రామకృష్ణ ,శ్రీనివాస్, ఉమేష్, శ్రీశైలం ,ఇదమయ్య , హుస్సేన్,భాగ్యలక్ష్మి శరత్ , వెంకటయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవిత ప్రయాణంలో గురువుల పాత్ర చిరస్మరణీయం..(ఏ జి పి)

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

మానవ జీవితంలో దైవ సమానులైన తల్లి తండ్రి తర్వాత అంత గొప్ప బంధాన్ని చెక్కుచెదరని స్థానాన్ని మన జీవితంలో చాలా ముఖ్యమైన పాత్రను పోషించేది గురువులు మాత్రమేనని పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ (ప్లీ డర్)ఉప్పు రాజు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నా జీవిత ప్రయాణంలో నేను ఎంచుకున్న బాధ్యతాయుతమైన న్యాయవాది వృత్తిలో తల్లి – తండ్రి తర్వాత అంత ప్రాధాన్యత గల గురువు స్థానం తుమ్మల రామరెడ్డి సార్ గురువుగా పొందడం నేను ఎన్నో జన్మలుగా చేసుకున్న పుణ్యఫలంగా భావిస్తున్నానన్నారు. అంతేకాకుండా సార్ అడుగుజాడల్లో నడుస్తూ బాధ్యతాయుతమైన



న్యాయవాది వృత్తిలో ఎన్నో విజయాలను సాధించి ఈ స్థానంలో ఉన్నానంటే మా గురువు రా0రెడ్డి సార్ ఆశీర్వాదమని చెప్పడానికి ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో తన అనుకున్న విజయాలను సాధించాలంటే మంచి గురువులను సాధించుకున్నప్పుడే మన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చగలుగుతామన్నారు. గురువులు తాము ఎంతో కష్టపడి ఎన్నో సంవత్సరాలు అహర్నిశలు కృషి చేసి నేర్చుకున్న విద్యలను ఏ కల్మషం లేకుండా గొప్ప మనసుతో శిష్యులకు నేర్పించి మనల్ని ఉన్నత స్థాయి శిఖరాలకు చేర్చడానికి వారి కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అదేవిధంగా మా గురువు గారైన సీనియర్ న్యాయవాది, మహోన్నతమైన వ్యక్తి, సుదీర్ఘమైన న్యాయవాది వృత్తిలో 48 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వారి ప్రియ శిష్యుడుగా వారికి నా వంతుగా చిరు జ్ఞాపికను అందజేసి సన్మానం చేయడం జీవితంలో మర్చిపోలేని తీపి జ్ఞాపకాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రాజెక్టులు కట్టడమే పాపమా ?నీళ్లు ఇవ్వడమే నేరమా?

**-నీళ్లు తెచ్చిన వాళ్ల మీదనే నిందలు వేస్తున్నారు...!**

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1

కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా గాను టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల నియోజకవర్గం, కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలిసి రాజేశ్వరరావు పేట పంప్ హౌస్ వద్ద కాళేశ్వరం నీళ్లతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ మోసపూరిత ప్రభుత్వం అబద్దాలకోరు ప్రభుత్వంలో ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకొని తెలంగాణ జాతిపిత అయిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని తిట్టడం, బద్నం చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు ఒక జీవనాధారం అని ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని అన్నారు.బీడు బారిన భూములను తడిపి సిరుల పంటలు పండుతున్నాయి



అంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే అన్నారు.ఏడ్చే రైతుల కన్నీళ్లు తుడిచిన ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన కేసీఆర్ ని ఏ విధంగానైనా బద్నాం చేయాలని కాళేశ్వరం పిసి ఘోష్ కమిషన్ పేరిట అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.మేడిగడ్డ బ్యారేజ్ లో ఒక్క పిల్లర్ కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.రాజుల కాలంలో యుద్ధాలు జరిగాయి,దండయాత్రలు జరిగాయి,రాజ్యాలు ఆక్రమించుకున్నారు. సంపదను కొల్లగొట్టారు కానీ జలాశయాలను ధ్వంసం చేయలేదు.ప్రజాపాలన అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజరిక పాలన కంటే ఘోరంగా ఉంది అని అన్నారు.తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని తెలంగాణలో మళ్లీ ఆంధ్ర పెత్తందారుతనం చేయాలని చూస్తున్నాడు.ఆనాడు గోదావరి లో నెత్తురు పారితే నేడు జల కళ సంతరించుకోవడం రేవంత్ రెడ్డి జీర్ణించుకోవడం లేదు అని అన్నారు. మూర?పు ఆలోచనలు అన్నీ బంద్ చేసి ఆరు గ్యారెంటీలు అమలు చేసి పాలనపై దృష్టిపెట్టాలని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయడం ఎవరి తరం కాదు అన్నారు.పార్టీలకు అతీతంగా రైతులందరూ కలిసి రేవంత్ రెడ్డికి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర రావు సాయి రెడ్డి, దరిశెట్టి రాజేష్ దశరథ్ రెడ్డి, జగన్ రావు, నగేష్, భాస్కర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆనంద్ రావు, బర్కం మల్లేష్ , రాజన్న ,గంగారం చింత గంగాధర్ అనురాధ, రైతులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో నిరుపేదల రేషన్ కార్డుల కల సాకారం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**-ఆరుట్లలో కొత్త రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ**

మంచాల సెప్టెంబర్ 01(తెలంగాణ పత్రిక):-

గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాతనే నిరుపేదలకు రేషన్ కార్డుల కల సాకారం అయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డు పొందిన లబ్దిదారులకు సోమవారం నుండి సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆరుట్లలోని రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని నిరుపేదలు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసిందని నేటి నుండి వారికి బియ్యం పంపిణీ కూడా చేస్తున్నట్లు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ ప్రధానకార్యదర్శి దాసరమోని రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ,మార లక్ష్మణ్,కంబాలపల్లి బుగ్గరాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,అంతటి రాజు గౌడ్,ప్రజాసంఘాల నాయకులు కంబాలపల్లి భాస్కర్,దంటు మధుసూదన్ రెడ్డి,తలారి కృష్ణ,పాలమోని అనిల్ రాజు,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్‌లో ఇఎచ్ టైల్స్, శానిటరీ, బాతింగ్ సొల్యూషన్స్ ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1:

గాజులరామారం డివిజన్ షాపూర్ నగర్‌లో ఇఎచ్ టైల్స్, శానిటరీ, బాతింగ్ సొల్యూషన్స్ ను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన యాజమాన్యాన్ని అభినందించి శాలువాతో సత్కరించారు. యువతీ, యువకులు తమకు నైపుణ్యం ఉన్న రంగాన్ని ఎంచుకుని భవిష్యత్తులో ముందుకు సాగాలని శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాజమాని ఏనాముల్ హాకీ, అబ్దుల్ రాజాక్, యండి తౌసిఫ్, యండి షాకీర్, యండి జహంగీర్, షానవాజ్, నాయీముల్లా, రహీముల్లా, యండి షార్ఫుద్దీన్, రజాఉల్లా తదితరులు పాల్గొన్నారు.



# కొల్లూరులో సెప్టెంబర్ 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక

వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్ల పెంపుదల కోసం జరగబోయే సన్నాహక సభపై కొల్లూరులో గ్రామ ఇంచార్జ్ వెలిమెల ప్రమోద్ మాదిగ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వి.ఎస్. రాజు మాదిగ MSP రాష్ట్ర నాయకులు జిల్లా ఇన్చార్జ్, రామారావు శ్రీనివాస్ మాదిగ MRPS రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్చార్జ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సెప్టెంబర్ 7న కొల్లూరు BRG గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సన్నాహక సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 9న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే వికలాంగుల చేయూత పింఛన్ల మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కెర లింగం,పెద్ద గీత,పట్లోళ్ల వెంకటేష్,మైసగాళ్ల బుచెంద్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి డి.ఎం.హెచ్.ఓ గా డాక్టర్ వాణి శ్రీ,

**-జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా డాక్టర్ కే.విజయ భాస్కర్**



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్01 ( తెలంగాణ పత్రిక ) :

పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి. వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె



విజయభాస్కర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షనుమర్యాద పూర్వకంగా కలిశారు.

# ఈనెల 6న గణేష్ నిమజ్జనం




సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక )

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈనెల 6 న గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం శనివారం ఆరవ తేదీన జరుపు కోవాలని, ఆదివారం చంద్ర గ్రహణం ఉండటంతో విగ్రహాలను నిమజ్జనం చేయడం సరి కాదని ఆయన అన్నారు. పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, తొమ్మిది రోజులు వినాయక పండుగ జరుపుకొని అనంత చతుర్ధి రోజున వినాయక నిమజ్జనం చేయాలని ఆయన పేర్కొన్నారు. గత 50 ఏళ్ల నుంచి సిరిసిల్లలో అనంత చతుర్థి రోజునే వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు మెరుగు సత్యనారాయణ, గాజుల వేణు, గుడ్ల శ్రీధర్, బైరగోని వెంకన్న గౌడ్, వేద పండితులు రేపాక రాజు శర్మ, ఆడెపు హరీష్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాల భవనం వెంటనే మంజూరు చేయాలని

వాంకిడి, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లోని బోర్ద గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా కె.వి.పి.ఎస్ ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. పాఠశాలలో 25 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.పాఠశాల భవనం కూలిపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా జిల్లా అధికారులు స్పందించి నూతన పాఠశాల భవనం వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 1 ( తెలంగాణ పత్రిక )



తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నమస్తే తెలంగాణ దినపత్రిక నుండి ముత్తారం మండలానికి అక్రిడిటేషన్ కార్డు పొందిన కే. మల్లేష్ యాదవ్ ప్రస్తుతం విజయ క్రాంతి దినపత్రికకు పనిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఆగస్టు 26న సదరు జర్నలిస్టు విజయ క్రాంతి దినపత్రికలో రాసిన ఖమ్మంపల్లి టూ హైదరాబాద్ , అక్రమ మట్టి రవాణా, కోట్లు సంపాదిస్తున్న స్థానిక నాయకులు అనే వార్త పై రిపోర్టు తెప్పించుకోవడం జరిగిందన్నారు.విజయక్రాంతి దినపత్రికలో ప్రచురితమైన వార్త పూర్తి అవాస్తవమని, ఖమ్మం పల్లిలో ప్రభుత్వ భూములలో 650 సిబిఎం మట్టి ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక రిపేర్ల కోసం అనుమతితో తరలించడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమ మట్టి రవాణా జరగలేదని, సంబంధిత జర్నలిస్టు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు అధిక సంఖ్యలో అందించారని కలెక్టర్ తెలిపారు.అక్రిడిటేషన్ కార్డు నిబంధనల ప్రకారం ఒక సంస్థ నుంచి పొందిన అక్రిడిటేషన్ కార్డు వేరే సంస్థకు మారిన నేపథ్యంలో రద్దు అవుతుందని అన్నారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న నేపథ్యంలో సంబంధిత జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసి 48 గంటల వ్యవధి లోగా బస్సు పాస్, అక్రిడిటేషన్ కార్డు డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పలు యూత్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు గణనాధులను దర్శించుకున్న: జక్కుల మహేశ్వర్ రెడ్డి..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక :



గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా న్యూ బోయిన్ పల్లి ఒకటో వార్డులోని పలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,యూత్ అసోసియేషన్,గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు,బిఆర్ఎస్ నాయకులు జక్కుల మహేశ్వర్ రెడ్డి పలు గణనాధుల మండపాల ను సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ కమిటీ సభ్యులు,అసోసియేషన్ నిర్వాహకులు జక్కుల మహేశ్వర్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి,శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జేఎంఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని జక్కుల మహేశ్వర్ రెడ్డి గణనాధుని కోరుకున్నాను అన్ని అన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు..

## మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.

-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,



వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్01 (తెలంగాణ పత్రిక):

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 09 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, మాట్లాడుతూ – "ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు

# రాజ్యాంగం ప్రకారం లంబాడీలు ఎస్టీలు కారు

-ఆదివాసి సంక్షేమ పరిషత్ కొత్తగూడ అధ్యక్షుడు ఈసం రామస్వామి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి ఆధ్వర్యంలో, మౌఖిక సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన భాస్కర్ ఆదివాసుల రిజర్వేషన్లు అనుభవిస్తున్న లంబాడీలు, సుగాలీలు, బంజారాలు చట్టబద్ధత లేనివారని, వారు అసలు ఎస్టీలు కారు. వారిని వెంటనే ఎస్టీ జాబితా నుండి తొలగించాలన్నారు. 1976 తర్వాత లంబాడీలు ఎస్టీ జాబితాలో చలామణి అవుతూ ఉన్నారు. అప్పటి నుండి ఎస్టీలుగా గుర్తించబడిని లంబాడలు ఇప్పుడు ఎట్లా చట్టబద్ధత లంబాడలు అవుతారు. వీరు అన్ని రంగాలలో ఉద్యోగ పరంగా, రాజకీయపరంగా ప్రభుత్వం ఇస్తున్న ఫలాలను పూర్తిగా అనుభవిస్తున్నారు. దీని వలన అసలైన ఆదివాసులను పూర్తిగా తుంగలో తొక్కుతూ ఎస్టీలుగా చలామణి అవుతున్నారు. దీనివలన మా ఆదివాసులకు దక్కవలసిన రిజర్వేషన్లను కూడా లంబాడీలు లబ్ధి పొందుతున్నారు. అసలైన ఆదివాసులు ఏ లబ్ధిని పొందలేకపోతున్నారు. కావున ప్రతి గూడెం నుండి తీవ్రమైన ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెండేకట్ల లక్ష్మీ నర్సు, సహాయ కార్యదర్శి బంగారి సారంగపాణి, పెండే కట్ల సమ్మయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈక నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు భూపతి రమేష్, మండల కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి :: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-సిరిసిల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

-విద్యాలయం పరిసరాలు పరిశుభ్రం చేయించాలని ఆదేశాలు

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01





ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

# దళితుల భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

-దళితుల భూమిని దళితులకే అప్పగించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):





దళితుల భూమిని అక్రమంగా ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు.దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో సర్వే నెంబరు 18 లో గల భూమిని కొందరు ఆక్రమించారని ఆ గ్రామ దళితులు సోమవారం జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ విషయమై ప్రజావాణిలో వారి ఫిర్యాదు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆక్రమించిన అట్టి భూములను దళితులకు వెంటనే తిరిగి అప్పగించాలన్నారు. అక్రమంగా ఆక్రమించిన వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. దేవరుప్పుల మండల రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ, పట్టించుకోవడంలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వేడి మాదాపురం దళితులకు న్యాయం చేయాలన్నారు. దళితులు, పేదల పక్షాన సిపిఎం అండగా నిలుస్తుందన్నారు. ఇట్టి భూమి విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని భూములను దళితులకు తిరిగి అప్పగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యురాలు సుమ, బాధితులు గుర్రం కొమురయ్య, గుర్రం అంజయ్య గుర్రం రాములు, గుర్రం పూలమ్మ, గుర్రం శాంతమ్మ, గుర్రం సారమ్మ, గుర్రం ఎల్లమ్మ, బెజగం ఎల్లయ్య, బేజగం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక)



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయంలో ఆరవ తరగతిలో సీటు ఖాళీగా ఉన్నందున ఆ సీటు తన కూతురు గొర్రె సమన్వితకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్సి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని నగరం శాద్ నగర్ కు చెందిన ఎం. శేషగిరి రావు తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన షహీదా బేగం తనకు ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవకాశం అర్హత మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ తన కరెంట్ బిల్లులో ఎస్.రవీందర్ కు ఏ.రవీందర్ అని వస్తుందని తన పేరును మార్పు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్.ఈ ఎలక్ట్రిసిటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం:కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-మొత్తం 126 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి.ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గణపతి మండపం వద్ద అయ్యప్ప స్వామి భజన కార్యక్రమాలు నిర్వహించిన

-భజనలో పాల్గొన్న రాష్ట్ర ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్సి సెప్టెంబర్ ఒకటి (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాత పాల్వంచ గడియ కట్టలోని ఉత్సవాల మండపంలో స్వామి వారి సన్నిధిలో ఆదివారం రాత్రి,అయ్యప్పస్వామి,గణపతి భజన,కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ప్రముఖ పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారా ఆచార్యులు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవస్థానం,గురుస్వాములు బందెల శ్రీనివాస్,మల్లెల నాగేంద్రం,ఆర్కెస్ట్రా మున్నా, ఆధ్వర్యంలో భజన గీతాలు ఆలపించారు. ఈ భజన కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ





డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో,కొత్వాల,తో పాటు గురుస్వాములను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బర్ల అన్వేష్, కొండపల్లి నాగరాజు, రౌండ్ల శంకర్ రెడ్డి, బట్ట సాగర్, మాడి శెట్టి జయంత్, బట్ట మణికంఠ, భూతం జగన్, గూడపాటి ప్రవీణ్, కట్టా శ్రీను, పిల్లల బాలాజీ, కాంగ్రెస్ నాయకులు కందుకూరు రాము, పైడిపల్లి మహేష్, అలెక్స్, గ్రామ పెద్దలు ముత్యాల కోటేశ్వరరావు, పాశం నసరయ్య, పొందిల శేషగిరి, బర్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

కొడకండ్ల సెప్టెంబర్ 1(తెలంగాణ పత్రిక):

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని జూబ్లీహిల్స్ వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో సోమవారం ఝాన్సీరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దాతలు కె.దామోదర్ రెడ్డి – స్వర్ణలతా రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు సమితి ప్రతిష్టించిన గణనాధుని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో కలసి పండుగ ఉత్సాహాన్ని పంచుకుంటూ గణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం సమితి వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వయంగా ఆప్యాయంగా అన్నం వడ్డించారు . ఈ





సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంటపం నిర్వాహకులు ఆమెను శాలువా కప్పి సన్మానించగా వేదపండితులు పిండిపోలు నాగదక్షిణామూర్తి, మౌర్య శర్మలు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వినాయక సేవా సమితి సభ్యులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవ ప్రాంగణం పండుగ వాతావరణంతో కిక్కిరిసిపోయింది. ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ ప్రసాద్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, పసునూరి మధుసూదన్, కోటగిరి కుమార్, వనం మొహన్, మసురం రవీందర్, మనోహర్,వలభోజు రమేష్, బత్తుల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

## మట్టి తరలింపు కు అవసరమైన అనుమతులు పొందాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

-రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01 :

జిల్లా లో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రైల్వే లైన్



నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు.సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జీలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సమస్యలపై ఈ నెల 7న హైదరాబాద్ సదస్సు ను జయప్రదం చేయండి

-ఐ ఎఫ్ టి యు నేత అనురాధ

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. రైటర్ బస్తీలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని,ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి అనురాధ,జె సీతారామయ్య, పిలుపునిచ్చారు. ఈరోజు కొత్తగూడెం రైటర్ బస్తీలో జరిగిన ప్రచార కార్యక్రమం కొత్తగూడెం ఏరియా కార్యదర్శి ఎన్ సంజీవ్, అధ్యక్షతన జరిగాయి. ఈ ప్రచార కార్యక్రమంలో వారి ప్రసంగిస్తూ 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో పర్మినెంట్ ఉద్యోగాలను పెంచుకోవాల్సిన ఈ దేశంలో కాంట్రాక్ట్ వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని అందులో భాగంగానే సింగరేణిలో 1,42,000 మంది ఉన్న కార్మికులు నేడు 42,000 మందికి కుదించబడ్డారని గతంలో 5000 ఉన్న






కాంట్రాక్ట్ కార్మికులు ఇప్పుడు 35వేలకు పెరిగారని దీనిని బట్టి చూస్తే ఏ రంగాలను ఈ ప్రభుత్వాలు పెంచి పోషిస్తున్నాయో అర్థమవుతున్నాయని వారు అన్నారు. అదే క్రమంలో పర్మినెంట్ స్థానంలో వచ్చిన కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికుల కైనా కనీసం పిఎఫ్ ఈఎస్ఐ సమాన పనికి సమాన వేతనం పని గంటల విధానాలు లాభాల బోనస్ లు ఇచ్చే పరిస్థితిలో లేవని వారన్నారు.అంగన్వాడి హెల్త్ వర్కర్ల స్కీం వర్కర్ల సమస్యలు అలాగే ఉన్నాయని వారిని కూడా కనీసం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే పరిస్థితిలో వీరు లేరని వారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సమస్యల పరిష్కారం కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నారని దీనికి ఐఎఫ్టియు, జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అపర్ణ టి శ్రీనివాస్ జాతీయ నాయకులు బాలన్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొంటారని ఈ సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు,యన్ సంజీవ్,కరుణ, ఏరియా రీజియన్ నాయకులు నాగలక్ష్మి,సంధ్య,కృష్ణ,నరసింహ,కొండలరావు,రాధా, పుష్పరాజు, మణెమ్మ,రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదాలతోలి ఎన్ సంజీవ్,కార్యదర్శికొత్తగూడెం ఏరియా కమిటీ.

# బహుజన వర్గాలపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు

దేవరుప్పుల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):



బహుజన వర్గాలపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదని బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర అఖిల్, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి మబ్బు ఉదయ్ అన్నారు. పార్టీ బలోపేతం కోసం గ్రామాల పర్యటనలో భాగంగా సోమవారం మండలంలోని సింగరాజుపల్లి లో జరిగిన సమావేశానికి పార్టీ మండల అధ్యక్షుడు ఎడవెల్లి రాము అధ్యక్షత వహించగా, ముఖ్య, విశిష్ట అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ నేడు బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్,పార్టీలు 90%ఉన్న బహుజన వర్గాలను ఓటు బ్యాంకులుగానే వాడుకుంటూ సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారన్నారు. బహుజన వర్గాల పై నేటి రాజకీయ పార్టీలకు చిత్త శుద్ధి ఉంటే 90% ఉన్న మా వర్గాలకు మీరు రిజర్వేషన్ల పేరిట కాలయాపన దేనికని ప్రశ్నించారు. మా జనాభా ఎంతో మా వాట అంతేనని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా చింత గణేష్ మాట్లాడుతూ బహుజనులు పథకాలకు బానిసలు కాదని, ప్రభుత్వాల నిర్మాతలు అని హెచ్చరించారు. రాజకీయ క్రీడలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు బలి కావద్దన్నారు. బహుజన సమాజ్ పార్టీ మాత్రమే పేద ప్రజలకు బహుజన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపాక శ్రీశైలం, మహాజనగళం సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత తోటి టూ వీలర్ మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

-కొత్తగూడ మండల టు వీలర్ మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం రాంపూర్ గ్రామస్తుడు, మన తోటి మెకానిక్ మిత్రుడు ఈక సునీల్ ఆగస్టు నెల 8వ తారీఖున అకాలమరణం చెందినాడు. కావున అతని కుటుంబానికి మెకానిక్ ల రాష్ట్ర, జిల్లా, మండల సంఘాల ద్వారా ఆర్థిక సహాయం రూపంగా వచ్చిన, అరవై వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో, అతని పిల్లల పేరుమీద ఫిక్స్ డిపాజిట్ చేసి, ఆ బాండ్ పేపర్ ను అతని కుటుంభానికి అందజేశారు. కావున ఇక్కడికి వచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షుడు బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ జాఫర్ బాయ్, కొత్తగూడ మండల అధ్యక్షుడు నామోజు కృష్ణ, తొర్రూరు నుండి సామల రాజు, గోపి, రాయపర్తి నుండి ఉబ్బాని, కిషోర్ కుమార్ సింగారం, కేశవపట్నం సాబీర్, కరీంనగర్ నుండి పోలోజు నరేష్, వరంగల్ నుండి రబ్బాని, వాజీద్, హుజురాబాద్ జమ్మికుంట నుండి బాసిరి సాంబశివరావు, రాంపల్లి జయప్రకాష్ కోశాధికారి, అశోక్, అనిల్, సాయి, విష్ణు, ప్రశాంత్, గంజి, శ్రీరామ్, నవీన్, సద్దాం, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు రిజర్వేషన్ కలెక్టర్ కు వినతిపత్రం



దేవరుప్పుల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికీ దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికి ఇప్పటివరకు ఎస్సి రిజర్వేషన్ కేటాయించ లేదని జనగామ జిల్లా కలెక్టర్ కు గ్రామ ఎస్సీలు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా కు వినతి పత్రం ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలని కోరారు. కార్యాక్రమములో పులిగిల్ల యాకయ్య, దౌపాటి అనిల్, దౌపాటి మల్లయ్య, ఎడెల్లి సైదులు, దౌపాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయ నేత జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఏవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సోమిడి అంజన్ రావు



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక :




ఉమ్మడి వరంగల్ జిల్లా జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని... హనుమకొండ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన, ఏ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సోమిడి అంజన్ రావు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవం అనేది ధనాన్ని చూసి కాదు గుణాన్ని చూసి ఇస్తారని వారికి అధికార ఆడంబరమైన జీవితాలని నేర్పించుకోవడానికి వివిధ రకాలుగా శ్రమించే నాయకులు ఉన్నటువంటి సమాజంలో తనని నమ్ముకున్న వారి కి వెన్నుదన్నుగా ఉంటూ ప్రతి పేదోడి కల సహకారం చేస్తూ సహాయం అందిస్తూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తూన్నా విజన్ ఉన్న నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డివిజన్ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# ఎగిలి వారక ముందే యూరియా కోసం రైతుల బారులు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక :

యూరియా కష్టాలు ఇప్పట్లో తీరే విధంగా కనబడలేదు. ఒక బస్తా కోసం రైతులు పొద్దంతా పడిగాపులు కాయాల్సి వస్తుంది. ఎగిలి వారక ముందే యూరియా కోసం దుకాణాల వద్ద బారులు తీరాల్సిన దుస్థితి నెలకొంది. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సాయి జ్యోతి వివో కు 220 యూరియా బస్తాలు ఆదివారం సాయంత్రం రాగా సోమవారం ఉదయం 6 గంటలకే రైతులు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు గోదాం వద్దకు రావడం జరిగింది. అక్కడి నుండి వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద టోకెన్స్ ఇస్తున్నారని తెలియడంతో రైతులు అక్కడికి వెళ్ళగా కొందరికి టోకెన్స్ ఇవ్వగా ఐడి రాలేదని యూరియా బస్తాలు ఇవ్వడం జరగదని అధికారులు రైతులకు తెలుపడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరాశతో వెనుదిరిగారు. పలువురు రైతులు మాట్లాడుతూ నాట్లు వేసి 30 రోజులు అవుతున్న పొలానికి యూరియా దొరక్క నానా అవస్థలు పడుతున్నామని వేసిన వరి నాట్లు వేసినట్లే ఉన్నాయని మరికొందరి వరి చెన్లు పొట్ట దశలో ఉన్నాయని సమయానికి యూరియా చల్లితేనే పంట దిగుబడి వస్తుందని ఇప్పటికైనా అధికారులు, నాయకులు రైతులకు సరిపడే యూరియా అందించాలని కోరారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 1 ( తెలంగాణ పత్రిక )

సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో సోమవారం గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపంలో కొలువుదీరిన విగ్నేశ్వరుడికి భక్తులతో కలిసి విశేష పూజలు నిర్వహించారు అనంతరం, క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు తన సొంత ఖర్చు 15 వేల రూపాయలతో సుమారు 300 మంది గణేశుడి భక్తులకు క్లబ్ ప్రతినిధులతో కలిసి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు జిల్లా 320జి జి.ఈ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, ఎరబెల్లి సుధీర్ రావు, తమ్మనవేని సతీష్, దీకొండ భూమేష్, పిట్టల వెంకటేష్, రాయిల్ల నవీన్, తాటిపెల్లి రాజు, కన్నం రమేష్ గౌడ్ పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమిషన్ నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్

-మొదటిపేజీ తరువాయి :

అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో ఇవాళ (సోమవారం) అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. %ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఇరువర్గాల న్యాయవాదులు తమ వాదనల్ని ధర్మాసనానికి వినిపించనున్నారు. వాదనల అనంతరం కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో అని ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

# పోడు పట్టా ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ కి ప్రజావాణి లో వినతి పత్రం అందజేసిన

-19వ డివిజన్ సిపిఐ పార్టీ నాయకులు, బానోత్ శ్రీనివాస్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చిట్టి రామవరం తండాకు చెందిన అర్హులైన నిరుపేద కుటుంబాలకు తక్షణమే పోడు పట్టాలు ఇవ్వాలని 19వ డివిజన్ సిపిఐ నాయకులు బానోత్ శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చి మాట్లాడుతూ,ఆనాడు అధికారంలో బిఆర్ఎస్ పార్టీకి ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా పరిష్కారం కాలేదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు భూ సమస్యలు ఏమైనా ఉన్న నియోజకవర్గ స్థాయిలో ఉన్న ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు, చిట్టి రామవరం ప్రాంత గిరిజన లంబాడి రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. గరిపేట గ్రామపంచాయతీ గ్రామ





పరిధిలోని అంబేద్కర్ నగర్, బీట్ లోని ఫారెస్ట్ భూమి కంపార్ట్మెంట్ నెం. 1 సర్వే నంబర్ 20 లో గల ఆర్ ఓ ఎఫ్ ఆర్, ఫారెస్ట్ పోడు భూములను గత 1980 నుండి 45 సంవత్సరాలుగా మా పూర్వీకుల కాలం నుండే పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ ఉండగా ఫారెస్ట్ అధికారులు మాత్రం మా వ్యవసాయ భూమిలో పోనివ్వకుండా భయభ్రాంతులు చేస్తున్నారూ మా భూమి మొత్తం 54 ఎకరాలలో కేవలం 18 ఎకరాలు మాత్రమే ఇచ్చి మిగిలిన భూమి వాళ్ళు స్వాధీనం చేసుకుని మమ్మల్ని భూమి పై పోనివ్వకుండా అడ్డుపడ్డారని మా భూముల నుండి మమ్మల్ని దూరం చేస్తున్నారని చిట్టి రామవరం రైతులు కొత్తగూడెం ఆర్డిఓ కి చెప్పడం జరిగింది ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు మా భూమి అందులో నుంచి 18 ఎకరాలు మాత్రమే పట్టాలు ఇచ్చారు మా గిరిజన రైతులకు ఇవ్వకుండా అధికారులు అడ్డుపడుతున్నారని. మిగతా పోడు రైతులకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా న్యాయమైన అధికారులు ఉండి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి రామవరం తండా పోడు రైతులు నాయకులు, మూడు రమేష్ నాయక్, భూక్య రాంప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు....

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

- బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వనమా రాఘవేందర్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. యానంబైల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జెడ్ పి ఎస్ ఎస్, స్కూల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి మధువాణి-మోహన్ రావు, దంపతులను, సన్మానిస్తున్న బి ఆర్ ఎస్, రాష్ట్ర నాయకులు,వనమా రాఘవేందర్,ఆదివారం పాల్వంచ పట్టణంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ మధువాణి, పదవీ విరమణ సన్మాన సభకు,వనమా రాఘవేంద్రరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా పాల్వంచ మండలం,యానంబైల్ గ్రామంలో జెడ్ పి



ఎస్ ఎస్, లో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి విద్యార్థులు,గ్రామస్థుల,మన్ననలు,పొందారని కొనియాడారు. విద్యార్థుల,మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే, సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన మధువాణి ని ఆదర్శంగా, తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ



విరమణ అనంతరం,శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం, చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య దంపతులు, వి ఆర్ ఎస్ వి, జూపెల్లి దుర్గాప్రసాద్, యాదగిరి,మధువాణి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు ‘యూరియా’ కష్టాలు - సమస్య తీరేదెలా....?

-ఎకరాకు ఒక్కో బస్తా మాత్రమే పంపిణీ
-కొద్ది మందికే అందుతుండడంతో ఆందోళన
-మండలంలో రాస్తారోకో చేపట్టిన అన్నదాతలు
-పోలీసుల పహారాలో పంపిణీ
-సర్కారుపై అన్నదాతల ఆగ్రహం

నార్సింగి సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక :

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో యూరియా కోసం రైతన్నలకు గోస మాత్రం తప్పడం లేదు. ఒక పక్క మండలానికి సరిపడ యూరియా అందిస్తున్నామని అధికారులు చెబుతున్నా,మరో పక్క మండలానికి యూరియా సరఫరా జరుగుతున్నా సరిపోయినంత మొత్తంలో యూరియా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఆదివారం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంతో పాటు మరో ఎరువుల దుకాణానికి లారీ లోడ్ యూరియా రాగా పంపిణీ చేశారు. గంటల కొద్దీ లైన్ లో నిలబడ్డా వచ్చిన యూరియా సరిపోక కొందరు రైతులు బాధతో వెనుదిరిగారు. సోమవారం ఉదయం మరో ఎరువుల దుకాణానికి 300 యూరియా సంచులు రాగా విషయం తెలుసుకున్న రైతులు ఒక్క సారిగా పెద్ద సంఖ్యలో దుకాణం వద్దకు చేరుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన కొనుగోలు దారులతో దుకాణం వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో రద్దీని



అదుపు చేయలేక దుకాణం దారుడు దుకాణం మూసి వేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాడు. పోలీసులు అక్కడికి చేరుకుని రైతులకు సముదాయించడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. పరిస్థితిని అదుపు చేయడం కోసం యూరియా కోసం వచ్చిన రైతులకు రైతు వేదిక వద్దకు వెళ్లి టోకెన్ తీసుకోవాలని,అప్పుడే యూరియా ఇస్తామని స్పష్టం చేశారు. గంటల కొద్దీ లైన్లో నిలుచున్న రైతులు,మళ్ళీ రైతు వేదిక వద్ద లైన్ లో నిల బడాలా అంటూ జాతీయ రహదారి పై చేరి ఆందోళన చేబట్టారు. ఆందోళన చేస్తున్న రైతులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు సంఘీభావం తెలిపారు. రైతుల ఆందోళనతో రహదారి పై వాహనాలు నిలిచి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సృజన రైతులను సముదాయించి ఆందోళన విరమింప చేసారు. అనంతరం రైతు



వేదికలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విజృంభణ,దివ్యలు పోలీసుల పహరా లో టోకెన్లు అందించి ఒక్కో రైతుకు ఒక్కో యూరియా సంచి అందేలా చేసారు. ఫలించిన పోలీసుల ప్రయత్నం తో దాదాపు అందరికీ యూరియా అందినట్లు అయ్యింది. రైతులు యూరియా కోసం ఆందోళన చెంద వలసిన అవసరం లేదని,ఇప్పటి వరకు మండలానికి 396 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని,ఈ ఏడు రావాల్సిన మిగతా 237 మెట్రిక్ టన్నుల యూరియా కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని అన్నారు. యూరియా లోడ్ వచ్చినప్పుడు రైతు వేదికలో రైతులకు టోకెన్లు ఇస్తామని,యూరియా అవసరమున్న రైతులు పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డ్ వెంట తెచ్చుకోవాలని అన్నారు. టోకెన్ తీసుకున్న రైతులకు మాత్రమే యూరియా అందిస్తామని స్పష్టం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించుకుందాం

కొడకండ్ల సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):

స్థానికఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించుకుందామని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ పార్టీ శ్రేణులుకు పిలుపునిచ్చారు. మండలంలోని రామవరం గ్రామపంచాయతిలో సోమవారం గ్రామపార్టీ అధ్యక్షుడు పెంతల సురేందర్ రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ , మండల ఇంచార్జి - కోఆర్డినేటర్ గంజి ప్రసాద్ రెడ్డి, మంగళపెల్లి రామచంద్రయ్యలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గ్రామస్థాయి , మండల స్థాయి నాయకులు సమన్వయంతో ప్రతీ గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు . గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా అయితే మనం పని చేసామో అదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీలను,



ఎంపీటీసీలను ,జెడ్పిటిసిలను, గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నదని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని మన ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ, ఉచిత బస్, రుణమాఫీ, 200 యూనిట్ల వరకు,200 కోట్ల ఉచిత ప్రయాణం, ప్రతి మహిళకు నెలకు 1500 ఆదాయం మిగులుతుందని, విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ బండ, యువవికాసం, కొత్తరేషన్ కార్డుల మంజూరు, నిన్న మన రాష్ట్ర ప్రభుత్వం పాలకుర్తి- చెన్నూరు రిజర్వాయర్లుకు ?1,015కోట్ల రూపాయలు మంజూరుతో పనులకు ఆమోదం తెలిపిన సందర్భంగా రైతులకు, ప్రజలకు, మహోత్తర పథకాలను, వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా సకాలంలో రైతులకు అందిస్తున్నా అది చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు కళ్ళబొళ్ళి మాటలు మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరమని వాటిని స్వద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మురారిశెట్టి అంజయ్య ,జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, ఏఎంసీ డైరెక్టర్ గిరిగాని క్రాంతికుమార్ ,కొఢకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్ ,రామవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క సారయ్య, స్థానిక నాయకులు పులి సుధాకర్, ఎడవెల్లి, సోమశేఖర్, బాల్నె మహేందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మందుల మధుకర్, యూత్ నాయకులు శ్రీకాంత్ వివిధగ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గోమారంలో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న చర్యలేవి

**-అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండిపాటు.**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 01



మండలంలోని గోమారం గ్రామంలో సుమారు రూ 2 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేస్తున్న గాని అధికారులు పట్టించుకోవడం లేదని నాయకులు, గ్రామస్థులు మండిపడ్డారు.సోమవారం గంగిరెడ్డి వీరారెడ్డి, పెద్దపట్లోరి రామకృష్ణ రెడ్డి, జిన్నారం మహిపాల్ రెడ్డి, గంగిరెడ్డి నర్సింహారెడ్డి మాట్లాడుతూ గోమారం గ్రామంలోని తుంపిరి కుంట నక్షబాట ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన పెద్దపట్లోరి వెంకటరెడ్డి అక్రమంగా కబ్జా చేశారని ఆరోపించారు. సర్వేనెంబర్ 584లో 110 గజాల స్థలాన్ని కొనుగోలు చేసిన వెంకటరెడ్డి దానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని మండిపడ్డారు.భూస్వాములమని చెప్పుకుంటూనే ప్రభుత్వ భూములు కబ్జా చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.తింపిరి కుంట నక్షబాట రోడ్డు దాని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని గత అక్టోబర్ నెలలో జిల్లా పంచాయతీ అధికారికి మండల తహసీల్దార్,కు పిర్యాదు చేశామని, మండల గిర్ధవర్, సర్వేయర్ కూడ వచ్చి పరిశీలించిన గాని ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవమేంటని ప్రశ్నించారు. ఆక్రమిత స్టలంలోకి గ్రామపంచాయతీ కార్యదర్శి వెళితే దుర్భశాలాడి అక్కడి నుండి వెళ్లగొడుతున్నారని వివరించారు. సెలవు దినాలలో ఇక్కడ అక్రమ స్థలం చుట్టూ ప్రహరీ పనులు చేపడుతూ కోట్ల విలువైన భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల వద్దకు వెళితే చేస్తున్నాం.. చూస్తున్నాం అంటున్నారే తప్ప చర్యలు చేపట్టింది మాత్రం ఏంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోట్ల విలువైన ఆక్రమిత ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని గ్రామపంచాయతీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కుంట దేవేందర్, మంగలి ప్రభాకర్, వడ్డేరి శివ్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే క్రీడా ప్రాంగణం వ్యర్ధాలతో దర్శనం

తల్లాడ, (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1 :



ప్రభుత్వం మారితే పనులు మారుతాయి అని నిదర్శనంగా క్రీడ ప్రాంగణాలు కనిపిస్తున్న వైనం గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల పేరుతో లక్షలు ఖర్చు చేసి క్రీడాకారులకు వాలీబాల్ , షటిల్ కోర్ట్, రన్వే ఏర్పాటు చేసిన విషయం తెలిసింది ఇలా ఏర్పాటు చేసిన క్రీడ ప్రాంగణాలు చెత్త కుప్పలుగా మురికి వాడలుగా వ్యర్థాలతో నిండి ముళ్ళకంపలతో దర్శనమిస్తున్న పట్టించుకోని వైనం తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో ఉన్నటువంటి క్రీడా ప్రాంగణంలో కనిపిస్తుంది రోడ్డు వెంబడి కంటికి కనిపించే విధంగా ఉన్న క్రీడా ప్రాంగణం ఇలా ఉంటే లోపల ఉన్న వాటి పరిస్థితి ఏమిటి అని నేటిజన్లు మాట్లాడుకోవడం విశేషం ఈ విషయం తెలిసిన కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదు అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మునుపెన్నడు ఇలా జరగలేదని ఇలా ఉండడం ప్రభుత్వానికి సిగ్గుచేటని గ్రామ ప్రజలు మాట్లాడుకోవడం విశేషం దీనిపై ప్రభుత్వం స్పందించి మండలంలో గల పల్లె ప్రకృతి వనాలు క్రీడా ప్రాంగణాలు వైకుంఠ ధామం లాంటివి పిచ్చి మొక్కలతో నిండి ఉండడం జరిగింది దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారూ గ్రామానికి రూ. 4.80 లక్షలు ఖర్చు చేసి గ్రామస్తులు ఆడుకునే విధంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. కానీ ఆ క్రీడా ప్రాంగణాలకు సరైన స్థలాన్ని ఎంపిక చేయడంలో అధికారులు వైఫల్యం తో ఎంపిక చేసిన స్థలాన్ని క్రీడా మైదానంగా తయారు చేయకుండా నామమాత్రంగా, తూతూ మంత్రంగా క్రీడా ప్రాంగణాల బోర్డులు, వాలీబాల్ కోర్టు కోట్లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు.

# రైతాంగానికి యూరియాను వెంటనే సరఫరా చేయాలి

**- చెన్నూరు సొసైటీ ఎదుట ధర్నాలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్**

చెన్నూర్, తెలంగాణ పత్రిక, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 1:



కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన కోటా ప్రకారం యూరియా, ఎరువులను వెంటనే సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. చెన్నూరు సహకార సంఘం ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా కోసం ధర్నా నిర్వహించారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ.. యూరియా సకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వర్షాలు సకాలంలో రావడంతో జలాశయాలు, చెరువులు, కుంటల్లో నీళ్లు ఉండడంతో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. అనేక జిల్లాల్లో సహకార సంఘాలు, డీలర్ షాపుల దగ్గర రైతులు బారులు తీరారని పేర్కొన్నారు. సకాలంలో ఎరువులు అందుబాటులో లేకపోతే పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కొరతను అదునుగా చూపించి అనేకమంది డీలర్లు 40 కిలోల యూరియా బస్తాకు రూ.267 వసూలు చేయాల్సి ఉండగా అదనంగా వసూలు చేస్తున్నట్టు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి కూడా డీలర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కోరారు. కేంద్ర ప్రభుత్వం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని గుర్తు చేశారు. ఇంకా రాష్ట్రానికి 1.94 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉందనీ, వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి ఆ లోటు 2.24 లక్షల టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బోడెంకి చందు, కృష్ణమాచారి, నాగుల మహేష్, సారంపల్లి రాజన్న, పాణెం రాజన్న, నల్లగుంట సంతోష్, మహిళలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల దందా రేషన్ షాపుల వద్ద కొనుగోళ్లు..

**-రేషన్ బియ్యం వొద్ద అయితే డబ్బులు తీసుకోండి..**

**-మామూలు మత్తులో అధికారులు..**

తల్లాడ, (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 1:



మండలం లో పలుగూరు రేషన్ డీలర్ల దందా జోరుగా సాగుతుంది రేషన్ తీసుకున్న వెంటనే లబ్ధిదారునీకి రూ 15ఆశ చూపించి వారు తినాల్సిన బియ్యం తీసుకుని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్న విషయం కొందరు అధికారులకు తెలిసి జరుగుతుంది కానీ వారికి కూడా సరిపడ ముడుపు వెళ్ళడం తో వారుకూడా దీని పై నయా మాత్రంగా చూసి చూడనట్లు వదిలేస్తారు కానీ గతం లో ప్రభుత్వం మూడు నెలల సన్న రేషన్ ఇవ్వడం వల్ల లబ్ధి దారులు తమ బియ్యం తీసుకుని వారి ఇంట్లో తినడం జరిగింది ఇలా జరగడం వల్ల కొందరు రేషన్ దందా దారులకు బియ్యం దొరక్క ఇబ్బంది జరిగింది దీని పై కొందరు డీలర్లు వారి అక్రమ సంపదకు భంగం కలగడం వల్ల మండలాల వారిగా ప్రభుత్వం కి లేఖలు రాశారు దీని పై ప్రభుత్వం స్పందించి నెల నెల రేషన్ ఇవ్వడానికి పర్మిషన్స్ ఇచ్చింది ఇలా చేయడం వలన మండలంలో బియ్యం దందా దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .దీని పై మండలం లోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుంది మూడు నెలలు బియ్యం పంపిణీ చేయడం వలన వారికి రేషన్ షాపుల వద్ద కి వెళ్ళవలసిన పని తప్పడం బియ్యం తీసుకుని అవి తినడం వలన మంచి ఫలితాలు ఉన్నాయి అని పోషకాలు కలిపిన బియ్యం తినడం వల్ల ఆరోగ్యం బాగుపడుతుంది అని గ్రామాలలోని ప్రజలు తెలిపారు .ఇది ఇలా ఉండగా మరికొందరు 15రూ ఆశ చూపించి పేదల తినాల్సిన బియ్యం తీసుకుని వాటిని మిల్లర్లతో మాట్లాడుకుని నకిలీ ప్యాకింగ్ చేసి కిరాణా దుకాణాలు , ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అమ్మకాలు జరిపి సొమ్ము చేసు కొంటున్నారు దీని పై ప్రభుత్వం స్పందించి తక్షణమే రేషన్ డీలర్ల,రేషన్ షాపుల వద్ద కొనుగోళ్లు నిలిపి వేయాలని అక్రమంగా దందా జరిపే వారి డీలర్ షిప్ తీసి వేయాలి అని మండల ప్రజలు కోరుకుంటున్నారు దీని పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు అవగాహన కల్పించాలని అక్రమ రేషన్ దందా దారుల పట్ల తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరడం జరుగుతుంది

# వెంకటేశ్వర స్వామి ఆలయం కు వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మించాలి

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 01:





రేపల్లెవాడ నుండి నాచారం కు వెళ్లే దారిలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది భక్తులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు చేరుటకు ఇబ్బందికరంగా మారింది అలాగే రైతులు తమ పంట పొలాలకు వెళ్ళు దారిలో వాగు ఉదృతంగా ప్రవహిస్తూ ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పంట పొలాల్లో నీరు చేరి ఇబ్బందిగా మారింది మరియు రోడ్లు కూడా గుంటలుగా ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది నాచారం ప్రజలు అనారోగ్య పరిస్థితులతో ఏన్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సంబంధించిన అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని వంతెన నిర్మించాలని గ్రామ ప్రజలు మరియు భక్తులు కోరుకుంటున్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం



వాంకిడి,సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక ) :-

రాష్ట్రం లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా సమర్పించి నందుకు సోమవారం కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుల క్యాంప్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ముఖ్య అతిథిగా హాజరైన టి పి పి సి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మరియు ఆసిఫాబాద్ మాజీ ఎంఎల్ఏ ఆత్రం సక్కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రం లో జనాభా ప్రతిపాదిక ప్రకారం రాజకీయంగా ఉద్యోగ, విద్య విషయాలలో రిజర్వేషన్లు ఉండాలని ఎన్నో సంవత్సరాల నుంచి కలలు కన్నా బిసి వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కుల గణన చేసి,రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం బీసీ కులాల ప్రజలు న్యాయం జరిగేలా ఉన్నందున హర్షించదగ్గ విషయమని,బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టి, ఆమోదించడం మరియు ఈనాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేయటం ఎంతో ఎంతో చారిత్రాత్మకమైన నిర్ణయమని పేర్కొన్నారు. వాంకిడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు చరణ్ వివిధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పాల్గొన్నారు.

## యూరియా టోకెన్ల కోసం ఎగబడ్డ రైతులు

**-రైతు వేదికలోకి చొచ్చుకెళ్లిన అన్నదాతలు.**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 01



అష్టకష్టాలు పడి,అప్పులు తెచ్చి పంటలు సాగుచేస్తే యూరియా దొరకక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం యూరియా టోకెన్ల కోసం గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడ్డామని రైతులు శివ్వంపేట రైతువేదిక వద్ద ఒక్కసారిగా ఎగబడి, రైతువేదికలోకి చొచ్చుకొని వెళ్లారు. ఒకానొక దశలో రైతులను అదుపు చేయలేక అధికారులు చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది. కొందరు రైతులకు యూరియా సంచులు దొరికితే, మరికొంత మంది రైతులకు టోకెన్లు మాత్రమే దొరుకగా, మిగతా వారికి యూరియా సంచులు లేవు, టోకెన్లు కూడ దొరకక ఇంటి ముఖం పట్టాల్సిన పరిస్థితి దాపురించింది. వారం పది రోజుల నుండి పనిమాలి తిరిగిన గాని ఒక్క యూరియా సంచి దొరకడం లేదని పలువురు మహిళా రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో యూరియా కోసం ఇంత గోస తీయలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గణనాథులని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 01

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం కాజిపల్లిలోని అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మండపాలలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకుల నవీన్, గద్దె నరసింహ, నాయకులు వినోద్ గౌడ్, షామీర్పేట్ రంగయ్య, సురేష్, మరియు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు

ముధోల్,01సెప్టెంబర్(తెలంగా ణ పత్రిక):



మండల కేంద్రమైన ముధోల్ లో మంగళవారం జరిగే వినాయకుని నిమజ్జనానికి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ తెలిపారు. సోమవారం తానుర్ బైపాస్ రోడ్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి పారిశుద్ధ్య కార్మికులచే శానిటేషన్, చెరువులో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించారు. చెరువు గట్టు పైన పిచ్చి మొక్కలను తొలగించి వినాయక నిమజ్జనానికి వచ్చే ట్రాక్టర్లు సులువుగా చెరువు వద్దకు వెళ్లేందుకు ఏర్పాట్ల పూర్తి చేశారు. అదేవిధంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య పనులతో పాటు రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించారు. వినాయకుని శోభయాత్రను విజయవంతంగా చేసేందుకు తన వంతుగా కృషి చేస్తున్నానని ఈవో తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రైతులకు యూరియా కొరతను పరిష్కరించండి

-జిల్లా వ్యవసాయ అధికారిని కలిసి వినతి పత్రం అందజేత

-శివంపేట పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

శివంపేట/తెలంగాణ పత్రిక 01



మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయాధికారి ని కలిసిన శివ్వంపేట పాక్స్ చైర్మన్ శ్రీ చింతల వెంకట్రామిరెడ్డి రైతుల తరపున యూరియా ఎరువు కొరత సమస్యపై వినతిపత్రం సమర్పించారు. రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా వ్యవసాయాధికారి ని కోరారు. ఈ సందర్భంగా వారు సమకూలంగా స్పందించి మండలానికి సరిపడా యూరియాని అందిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు అక్కములమహేష్ యాదవ్, శివంపేట్ పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భబిచంద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రఘునాథపాలెం మండలం, లచ్చిరాంతండా మాజీ సర్పంచ్ భబిచంద్ మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. భబిచంద్ మృతి వారి కుటుంబానికి, బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన భబిచంద్ సేవలు మరువలేనివని అన్నారు. ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన నాయకుడిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండేవారని అన్నారు. భబిచంద్ మరణం బాధాకరమని వారి కుటుంబానికి నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

## 12 సంవత్సరాలుగా మట్టి వినాయకుని ప్రతిష్టాపన

-మట్టి విగ్రహాలతోనే పర్యావరణానికి మేలు

ముధోల్,01సెప్టెంబర్(తెలంగాణ పత్రిక):



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో12 సంవత్సరాలకు మట్టి వినా యకుని ప్రతిష్టించి ఆదర్శంగా నిలుస్తున్నారు. సాయి మాధవ్ నగర్ కాలనీవాసులు.మట్టి వినాయకుడు పర్యావరణానికి మేలని దీంతో ప్రతిరోజు వినాయకునికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను చేస్తున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... మట్టి గణపతి విగ్రహాలను పూ జించి పర్యావరణ హితంగా పండుగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించాలని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారైన విగ్రహాల వలన, వాటికి వాడే రసాయన రంగుల వల్ల జలాశయాలు కలుషితమవుతాయని, ఆ కలుషితమైన నీళ్లను త్రాగి పశుపక్షాదులు, మనుషులు వివిధ రోగాల బారిన పడతారు కావున పర్యావరణహితమై నటువంటి మట్టి విగ్రహాలని పూజించాలని తెలియజేశారు. వచ్చే తరానికి స్వచ్ఛమైన ప ర్యావరణాన్ని అందించాలని , ప్రతి ఒక్కరు మట్టి వినాయకు లను ప్రతిష్టించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## సాంస్కృతిక సేన లో జిల్లా కార్యవర్గ సభ్యులుగా పొట్టల శివకుమార్ నియామకం

హుజురాబాద్ సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఈసాంస్కృతిక సేన జిల్లా కార్యవర్గ సభ్యులుగా,జమ్మికుంట మండల అధ్యక్షులు గా పొట్టల శివకుమార్ నియామకం చేయడం జరిగింది, జమ్మికుంట మండల గోవిందపూర్ గ్రామానికి చెందిన పొట్టల శివకుమార్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా జమ్మికుంట మండల అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న, కరీంనగర్ లోఅందచేశారు.

## గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

నర్సంపేట సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణానికి చెందిన మూల రాజేష్ గౌడ్ తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడటం జరిగింది.ఈ ప్రమాదంలో రాజేష్ గౌడ్ కు ఎడమ కాలు విరగడం జరిగింది. గాయపడిన రాజేష్ గౌడ్ చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించడం జరిగింది. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రాజేష్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, తాబెటి లక్ష్మన్ గౌడ్, కాసగాని శివ కుమార్ గౌడ్ తదితరులు సోమవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటి చెట్టు పై నుంచి పడి గాయపడిన రాజేష్ గౌడ్ వివరాలు రాష్ట్ర బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేష్ గౌడ్ కుటుంబానికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వెంటనే 25 వేల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని రమేష్ గౌడ్ తెలిపారు.

# వేములవాడ పట్టణంలో యూరియా కొరత

-ఎరువుల కోసం లైన్ లో నిల్చున్న రైతన్నల బాధలను చూసి నిరసన చేసిన బిఆర్ఎస్ నాయకులు

వేములవాడ, సెప్టెంబర్, 01, తెలంగాణ పత్రిక.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో యూరియా కోసం రైతన్నలు సోమవారం ఉదయం నుంచి భారీగా క్యూ కట్టారు. గత కొన్ని రోజులుగా యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నామని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు వేడుకుంటున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పలు ఫర్టిలైజర్ షాప్ ల వద్ద రైతన్నలు గుమ్మిగుడి దర్శనమిచ్చారు పట్టణ,రూరల్ రైతులు లైన్ లో ఉండి నిరసపడిన మహిళ రైతులకు వాటర్ బాటిల్స్ అందించి సంఘీభావం గా రైతుల పక్షానా బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిరసన చేశారు .ఈ సందర్భంగా సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్,సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజులు మాట్లడుతూ రైతులకు ఇందిరమ్మ రాజ్యం తెస్తానని ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఏ గోస పడ్డారో ఆవిధంగానే నీళ్లకోసం,కరెంట్ కోసం ఇప్పటి యూరియా కోసం ఆనాటి రోజులు తెచ్చాడని ఏద్దేవా చేశారు.రైతు ఏడ్చిన రాజ్యం,ఏద్దు ఏడ్చిన ఏవుసం వల్ల ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని విమర్శించారు.వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు లైన్ లో నిల్చున్న వ్యక్తులు రైతులు కారని కావాలని చేస్తున్నారని మాట్లాడడం సిగ్గుచేటు ఆనీ కండ్లు ఉండి చూడలేని స్థితిలో కాంగ్రెస్ పార్టి ఉందనీ ఆన్నారు.రాజన్న సిరిసిల్లలో యూరియా కొరత లేదనీ అజ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.మొన్న స్థానిక ఎమ్మెల్యే స్వంత గ్రామం రుద్రంగిలో,నిన్న మొన్న చందుర్తిలో,ఎల్లారెడ్డి పేట ఈరోజు వేములవాడ నియెజకవర్గ కేంద్రంలో యూరియా కోసం బారులు తిరరానీ ,క్యూలో నిల్చున్న రైతులే స్వయానా 10యేండ్లల్లో ఎప్పుడు క్యూలో నిల్చోలేదనీ ఆంటున్నారనీ ప్రశ్నించారు బిజెపి,రాష్ట్రంలో కాంగ్రెస్ యూరియా కోరత సృష్టించి రైతులను ఆరిగోసపెడుతున్నారనీ మండిపడ్డారు. ఇకనైనా సకాలంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టి తరపున డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు గోస్కుల రవి,సినియర్ నాయకులు ఈర్లపల్లి రాజు,మారం కుమార్,శ్రీకాంత్ గౌడ్,నిరటి మల్లేశం,ఆంజత్ పాష,మంతె సందీప్,ఆసద్,పోతు ఆనీల్,షాహిద్,కోమిరె వెంకటసాయి,ఉమర్,రాజు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ మహోత్సవానికి బెండలపాడు రెడీ...

- ఈ నెల 3న సీఎం రేవంత్ రెడ్డి రాక ఖరారు
- మంత్రి పొంగులేటి సూచనల మేరకు సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , తుంబూరు దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





చంద్రుగొండ : అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

# రైతులపై కపటప్రేమను మానుకోండి

-కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా రైతుల పక్షపాతిగా ఉంటుంది

-2 లక్షల వరకు రైతు రుణమాఫీ తో రైతుల చరిత్రలో నిలిచిపోయింది

-సంగ స్వామి జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న సిరిసిల్ల

-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

వేములవాడ, సెప్టెంబర్, 01, తెలంగాణ పత్రిక.



బీజేపీపై మాట్లాడే దమ్ము లేని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చెప్పిన మాట కేంద్ర%శీ% లో నరేంద్ర మోడీ ప్రభుత్వం తప్పిదం వల్లే యూరియా కొరత ఏర్పడిందని చెప్తుంటే.,బారాస నాయకులకు కళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.. గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ పార్టీ పక్షాన గెలిచిన శాసనసభ్యుడు రమేష్ బాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేసి విదేశాలలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఈ ప్రాంత వెనుకబాటుకు కారణమైన సంగతి మర్చిపోయారా అని గుర్తుచేశారు...మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీ కేసీఆర్ ది కాదా అన్నారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి 18 మాసాలలో ఈ ప్రాంత అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంటే మింగుడు పడని మీరు యూరియాను అడ్డంపెట్టుకొని రైతులపెరిట రాజకీయ పబ్బం గడపడం మానుకోండి మండిపడ్డారు.. మీ ప్రభుత్వ హయాంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసిన సంగతి,ఆరోజు లైన్లో నిలబడి రైతులు గుండెపోటుతో చనిపోయిన రైతులను పట్టించుకొని మీరా రైతుల గురించి మాట్లాడేదని అన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ అభివృద్ధి చేస్తూ మర్రిపల్లి,కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చంపేట చెరువు వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తుంటే ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.. బర్రెల,గొర్రెల,కాళేశ్వరం లో,లిక్కర్ పైన, ఈ కార్ రేస్ వంటి స్కాం లతో మొత్తం రాష్ట్రాన్ని దోచుకొని,రాష్ట్ర ఖజానా మొత్తం ఇతర రాష్ట్రాల్లో చెక్కుల రూపంలో పంచిన ఘనుడు మీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాదా అని ప్రశ్నించారు. మీరు ఎన్ని రకాల రైతులను రెచ్చగొట్టిన మీ మాటలను నమ్మే రోజులు పోయాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో మీ పార్టీ పూర్తిగా కనుమరుగు కావడం ఖాయమన్నారు.వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రైతులను రెచ్చగొట్టడ0 మానుకోవాలని కోరారు.వారి వెంట రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డైరెక్టర్ మానుపాటి పర్శరాములు,మాజీ ఉపసర్పంచ్ అక్కేన పెల్లి నరేశ్ తదితరులు ఉన్నారు.

# బస్తాలు 444 క్యూ లైన్ లో 750 మంది రైతులు

-పోలీస్ బందోబస్తు నడుమ యూరియా పంపిణి.

నర్సంపేట సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక





నెక్కొండ మండలం తోపనపల్లి సెంటర్ సొసైటీ రెడ్లవాడ వారి ఆద్వర్యంలో :యూరియా పంపిణీ చేస్తున్న విషయం తెలుసుకున్న రైతులు ఉదయం అలంకానిపేట బొల్లికొండ వెంకటాపురం తోపనపల్లి రైతులు ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్లు కట్టడం జరిగినది అయినప్పటికీ ఎనిమిది గంటల సమయంలో ఒక లోడు యూరియా 444 బస్తాలు రావడం జరిగినది కానీ క్యూ లైన్ లో ఉన్న రైతులు సుమారం 750 మందికి పైగా రైతులు క్యూ లైన్ లో ఉన్నారు సరిపడ యూరియా రానందున పెద్ద మొత్తంలో లొల్లి స్టార్ట్ అయినది అంతలోనే పోలీసులు రంగ ప్రవేశంతో లైన్లో ఉన్న రైతుకు రెండు బస్తాల చొప్పున 222 రైతులకు ఇచ్చినప్పటికీ మిగతా 500 మంది కి పైగా రైతులందరూ వెనుతిరిగి ఆందోళన కు దిగారు పోలీసులు కలగజేసుకొని తాత్కాలికంగా కూపన్లని ఇప్పించి వచ్చె లోడులో మీకు యూరియా ఇప్పిస్తామని కొంత మీరే శాంతింప చేశారు ఏదేమైనాప్పటికీ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా ఇవ్వకపోవడం రానున్న సీజన్లో సరైన టైముకు ఎరువులు అందక పంటలు దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉన్నది గత ప్రభుత్వం ఎరువులు నీళ్లు కరెంటు విషయం లో రైతులకు ఎలాంటి కష్టనష్టాలు లేకుండా చూసుకున్నది కానీ ఈ ప్రభుత్వం వచ్చిన నాటినుండి నేటి వరకు రైతులు ప్రతి విషయంలో నాన ఇబ్బందులు పడుతున్నారంటూ రైతులు శాపనార్థాలు పెట్టుకుంటూ ఆందోళనకు దిగి నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు రైతులకు మద్దతుగా రాష్ట్ర మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి మాజీ సర్పంచ్ మాదాసు రవి మాజీ వైస్ ఎంపీపి కర్పూరపు శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ రవిందర్ రావు మాజీ సర్పంచ్ గాడుదుల కుమార్ బల్ల వెంకన్న బొల్లికొండ నవీన్ వినోద్ సొసైటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వేములవాడలో మహా గర్జన సన్నాహక సదస్సు

**-ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

వేములవాడ, సెప్టెంబర్,01, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో మహా గర్జన సన్నాహక సదస్సు జరిగింది. సడిమెల శోభా రాణి వికలాంగుల హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని వికలాంగులకు పెన్షన్ 6000, వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు, డయాలసిస్ రోగులకు పెన్షన్ 4000 ఇవ్వాలని కండరాల క్షీణత కలిగినవారికి 15 వేల పెన్షన్ ఇవ్వాలని గతంలో కోరానని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా నేటికి 40 లక్షల పెన్షన్ దారులను





మోసం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పుతున్న కాంగ్రెస్ పార్టీని నిందించవలసిన ప్రతిపక్ష నేత కేసిఆర్ మౌనంగా ఉంటున్నాడంటే దొరకు పెన్షన్ దారుల సమస్యలు అక్కర్లేదన్నట్టు ఫామ్ హౌస్ లో ఉంటు కెసిఆర్ దొంగ వ్యవహారాన్ని 40 లక్షల పెన్షన్ దారులు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో నిర్వహించే మహా గర్జన సభలో వేములవాడ నియోజకవర్గం నుండి పెన్షన్ దారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీసి మరి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మహా గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ, ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, గుండ తామస్ మాదిగ, ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎనుగందుల బిక్షపతి మాదిగ, జింక శ్రీధర్ మాదిగ, సామర్ల ప్రతాప్ మాదిగ,సాహిత్య, దేవరాములు, దెయ్యాల నారాయణ మాదిగ, మరియు వికలాంగులు, వృద్ధాప్యలు, వితంతులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పత్తి దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయడం పత్తి రైతులకు మరణ శాసనం

**-పత్తి దిగుమతులపై 11% సుంకాలను ఎత్తివేసే నోటిఫికేషన్ రద్దు చేయాలని ఈనెల 3న మండల కేంద్రాల్లో ధర్నాలు**

**-పత్తి రైతుల గ్రామసభలు నిర్వహించి నోటిఫికేషన్‌ను రద్దు కోరుతూ తీర్మానాలు**

**-ఎస్ కె ఎం జిల్లా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్**

నర్సంపేట సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక



పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించడం దేశీయ పత్తి రైతులకు తీరని హానికరమని తక్షణమే ఈ నోటిఫికేషన్ ను రద్దుచేసి, పత్తి రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు ?10, 075 రూపాయలు ప్రకటించి ఎన్నికల హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా రైతు సంఘాల సంయుక్త సమావేశం వీరగోని శంకరయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్ జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ మైదం పాణి ఓదెల రాజన్న ఐతమ్ నాగేష్ తదితర రైతు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. గత 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2ం50% స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36% ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో, మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుడిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 3న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించి తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, గ్రామాల్లో పత్తి రైతుల సమావేశాలు నిర్వహించి, తీర్మానాన్ని ఆమోదించి, నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉధృత ఆందోళనలకు రైతు సంఘాలు పూనుకుంటాయని హెచ్చరించారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

హుజురాబాద్ సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ, వాన, చలి అని లేకుండా నిరంతరం మున్సిపల్ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వారు పారిశుధ్య కార్మికులు అని, వారికి ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, వారి ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ





పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి, టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేకత గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, వైద్యులు చందన, ఫార్హనోద్దిన్ మహేముత పటేల్, సంధ్య రాణి, ఝాన్సీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది రామకృష్ణ, నరేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థినికి సైకిల్ అందజేసిన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణ కంటి నరేష్

అక్కన్నపేట మండల్.. తెలంగాణ పత్రిక.01

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి సూచన మేరకు,,,, గౌరవెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అప్పల రిషిత అనే విద్యార్థిని సైకిల్ అందజేసిన బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు "కర్ణకంటి నరేష్",,, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు రవాణా సౌకర్యంగా విద్య అనేది భారం కాకూడదని ఉద్దేశంతో గౌరవ హోం శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌ" శ్రీ" బండి సంజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్



వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మోడీ కానుకగా ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది,, హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉచిత సైకిల పంపిణీ చేపట్టిన రోజున గౌరవెల్లి పాఠశాలకు చెందిన అప్పల రిషిత అనే విద్యార్థి సైకిల్ తప్పిపోయినందున ఈరోజు గౌరవెల్లి పాఠశాలలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్ గారి ఆధ్వర్యంలో విద్యార్థినికి మరల సైకిల్ అందజేయడం జరిగింది, విద్యార్థినికి సైకిల్ అందజేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారికి విద్యార్థిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,,, ఈ కార్యక్రమంలో మజ్జిగ మణిదీప్, బొడిగ ప్రవీణ్, గొట్టం సాయికుమార్ ,బైరగొని సుధాకర్, బొడిగె మహేష్, వరుకుటం రవి, బండి భరత్, లింగాల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు,,

## విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన మాజీ ఉపసర్పంచ్



గంగాధర సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక) :

కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం 50 జతల బూట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అనితకుమారి సమక్షంలో మాజీ ఉపసర్పంచ్ గాలిపెల్లి నాగలక్ష్మి శ్రీనివాస్ దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, అలా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, బిజెపి జిల్లా దళిత మోర్చా నాయకులు ఎం.వినయ్ సాగర్, సామంతుల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, కట్ల శ్రీనివాస్, వేముల రాములు, దేశెట్టి మల్లారెడ్డి, శామంతుల మహిపాల్, మడ్లపెల్లి రమణ, ఆకుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బీసీ జన బాంధవుడు

కొడకండ్ల సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీసీ జన బాంధవ్యుడని మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.42% రిజర్వేషన్ అమలు చేయాలని, అనుగుణంగా రిజర్వేషన్లపై 50% పరిమితిని, నిన్నటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే మహోన్నత లక్ష్యంతో, కెసిఆర్ తెచ్చిన 2018 పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 285 %ూ% రద్దు పరుస్తూ, నేడు తెలంగాణ శాసనసభలో చట్ట సవరణ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, డిప్యూటీ, సీఎం మల్లు బట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ,బిసి సంక్షేమ శాఖమంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, క్యాబినెట్ మంత్రులందరికి బీసీ ప్రజల తరఫున, ప్రత్యేకించి ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బలహీన వర్గాల అభ్యున్నతిపై ఉన్న చిత్తశుద్ధినీ నిరూపిస్తుందని అన్నారు. బిసి ల ఆత్మ బందువు, బీసీల పెద్దన్న రేవంత్ రెడ్డి అన్నారు జనాభా దామాషా పద్ధతిని రిజర్వేషన్ అమలు చేస్తూ, బీసీలకు రాజ్యాధికారం అందించాలని రాహుల్ గాంధీ ఆలోచనను తూచ తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ వర్గాలు సర్వదా రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా నాయకులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా తిప్పలు

**-సహకార సంఘం వద్ద బారులు తీరిన రైతులు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున సహకార సంఘం వద్ద ఉదయం నుండే రైతులు యూరియా కోసం పెద్ద ఎత్తున బారులు తీరారు యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరిగుతు వెళుతున్నారు వచ్చిన కొద్దిపాటి యూరియా గంటలోపె అయిపోవడంతో గత్యతరం లేక రైతులు వేనుదిరిగి పోతున్నారు రైతులు మాట్లాడుతూ రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు మేము లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలను వేశాం సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉందని అర్థం చేసుకోని ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు యూరియా కోరత లేకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల సహాయంతో యూరియాను పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని డిమాండ్ చేశారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పద్మశాలి పట్టణ సంఘం, ఆధ్వర్యంలో గణేష్ మండలి మహా అన్నదానం




**మంచిర్యాల జిల్లా ఆర్సి, తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" సెప్టెంబర్ 1:**
జన్నారం మండలంలోని పద్మశాలి పట్టణ సంఘం, ఆధ్వర్యంలో గణేష్ మండలి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి ముందు గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షులు శెట్టిపల్లి కృష్ణ, మాట్లాడుతూ... మొదటి పూజ అందుకునే విగ్నేశ్వరుణ్ణి భక్తి తో పూజిస్తే, అన్ని శుభలు జరుగుతాయాని అన్నారు. మండల ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని గణేశున్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శెట్టిపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి అయ్యోరి శ్రీనివాస్, కోశాధికారి దోమల భాస్కర్, గణేష్ మండలి అధ్యక్షులు ఆడెపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నడిమెట్ల నరేందర్, పద్మశాలి పట్టణ సంఘం సభ్యులు, గణేష్ మండలి సభ్యులు, మండల ప్రజలు, పాల్గొన్నారు.

## "అప్పుడే మంచిగుండే " పైలెట్ ప్రాజెక్టు గా భీమారం

-బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**భీమారం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక:**
భీమారం మండల కేంద్రం లో సోమవారం రోజున బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిర్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ అప్పుడే మంచిగుండే ప్రాజెక్ట్ కార్యక్రమం ను పైలెట్ ప్రాజెక్టు గా భీమారం మండలాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ సమస్య లు ఉంటే నేరుగా పిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని వివిధ గ్రామాల నుండి వచ్చిన పిర్యాది దారులు బాల్క సుమన్ ఫిర్యాదు లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో చెన్నూర్ నియోజకవర్గం బాద్యులు రాజారమేష్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మాజీఎంపీటీసీలుసర్పంచ్ లు కార్య కర్తలు పాల్గొనడం జరిగింది . కార్య క్రమాన్ని విజయవంతంచేసిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# పూర్వం దారిని ఆక్రమించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

-వ్యవసాయ దారుల చేలకు వెళ్ళే దారి ఆక్రమణ

-తహసీల్దార్ కు పిర్యాదు చేసిన రైతులు



**మోతె , సెప్టెంబర్ 1**
సోమవారం పూర్వం నుండి వ్యవసాయ దారులు చేలకు వెళ్ళి వ్యవసాయ పనులు చేసుకొని ఆ బాట వెంట రాక పోకలు కొనసాగించిన బండ్ల బాటను అక్రమంచిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఆ బాటన వేళ్ళే రైతులు తహసీల్దార్ యం వెంకన్న కు గ్రీవెన్స్ లో పిర్యాదు చేశారు అనంతరం రైతులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 293 మరియు 289 ల గల భూమి బండ్ల బాట మోతె నుంచి రాఘవ పురం గ్రామానికి సుమారు మూడు తరాలు గా రాక పోకలు జరుగుతున్నాయని అటు వైపున ఉన్న సెలకలకు పొలాలకు రైతులు బండ్లు కట్టుకొని పశువుల తోలుకొని తమ తమ పనుల నిమిత్తం వెళ్లి వస్తుండే వారు ఇటీవల జాతీయ రహదారి ఏర్పడిన తర్వాత కొందరు డబ్బులు ఎక్కువగా వస్తా యానే ఆలోచన తో తమ భూములను రియల్ ఎస్టేట్ వారికి అమ్ముకొన్నారు వారు మా భూములు కూడా రియల్ ఎస్టేట్ కు అమ్మాలనే దురుద్దేశం తో మా పై వత్తిడి తెచ్చి పోలీసు వారితో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన తో తెలిపారు గ్రామం లో ఈ విషయమై మా గ్రామ పెద్దలందరిని విచారించి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు

# కొత్తగూడెం నుండి ఇల్లందు వెళ్లే బైపాస్ రోడ్డు వర్షం వస్తే చిత్తడి చిత్తడి

-గుంటల్లో వర్షపు నీరు నిలిచి వాహనదారులకు. ఇబ్బందికరంగా ఉంది
-ఈ రోడ్డుని పట్టించుకునే నాధుడే లేడా
-ధర్నా చేసినప్పుడల్లా గుంటలు.
-పూడిచి చేతులు దులుపుకుంటున్న అధికారులు
-చూసి సురనట్టుగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి
- సింగరేణి అధికారులు
-రాత్రి వేళల్లో చిన్న చిన్న వాహనాలకి ఇబ్బందికరంగా ఉంది
-గతంలో ఎన్నో యాక్సిడెంట్లు జరిగిన పట్టించుకోని అధికారులు
-ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు చాలా నరకయాతన అనుభవిస్తున్నారు
-ఇకనైనా స్థానిక శాసనసభ్యులు సొరవ తీసుకొని ఈ రోడ్డుని. కొత్త రోడ్డు వేయించ గలరని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.





**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. కొత్తగూడెం నుండి ఇల్లందు వెళ్లే బైపాస్ రోడ్డు పరిస్థితి. చాలా దారుణంగా ఉంది. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసిన ఎన్నో ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయింది. ధర్నాలు చేసినప్పుడల్లా గుంతలు పూడిచి చేతులు దులుపుకుంటున్న సింగరేణి అండ్ ఆర్ అండ్ బి అధికారులు. ఈ రోడ్డు పరిస్థితి పట్టించుకోకపోతే. ఎన్నో యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉందని. ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఇకనైనా స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని. ఈ రోడ్డుని కొత్త రోడ్డు వేసే దిశగా అధికారులు అలర్ట్ చేయాలని. శేషగిరి నగర్ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే సార్ ఒక్కసారి మా గ్రామ పంచాయతీకి వచ్చి. మా పరిస్థితి చూడండి మీరు మీకే అర్థమవుతుంది, ఒకసారి రండి. అంటున్న ఆ ప్రాంత ప్రజలు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ రోడ్డుని మరమ్మత్తులు చేయించి. ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా చూడాలని వేడుకొనుచున్నాము.

# దివ్యాంగ బాలలకు ఉపాధి దిశగా స్పైరల్ బైండింగ్ శిక్షణ - గాయత్రి కేంద్రం ఆదర్శం







**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 1**
ఖమ్మం కార్పొరేషన్ లోని, సహకారనగర్‌లో మానసిక దివ్యాంగులైన పిల్లలకు స్వయం ఆధారంగా జీవనోపాధి కలిగేలా చేయాలన్న లక్ష్యంతో గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ, పునరావాస కేంద్రం వినూత్న కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో తాజాగా పిల్లలకు స్పైరల్ బైండింగ్ శిక్షణ అందించడం ప్రారంభించింది. ఈ శిక్షణలో పాల్గొంటున్న పిల్లలు ఆసక్తి, ఉత్సాహంతో నేర్చుకుంటూ, కొత్త నైపుణ్యాన్ని సాధించడంలో ముందడుగు వేస్తున్నారు. చిన్నచిన్న పనులను చేయడంలో ఆనందం పొందుతూ, తాము సమాజంలో ఒక భాగమని నిరూపించుకోవాలన్న పట్టుదల కనబరుస్తున్నారు. పిల్లల ఈ అభివృద్ధిని చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సంతానం భవిష్యత్తులో తాము ఆధారపడకుండా, స్వయంగా ఉపాధి పొందే స్థాయికి చేరుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి శిక్షణలను క్రమం తప్పకుండా కొనసాగించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర యాజమాన్య ప్రతినిధి చట్టు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "మానసిక వికలాంగులైన పిల్లలకు కేవలం పాఠశాల విద్య మాత్రమే కాకుండా, వారికి ఉపాధి కలిగించే నైపుణ్యాలు కూడా నేర్పించడం మా ప్రధాన ఉద్దేశ్యం. పిల్లల భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ మా కేంద్రం అండగా ఉంటుంది" అని తెలిపారు. సమాజంలో అందరూ సమాన అవకాశాలు పొందేలా చేయడమే గాయత్రి కేంద్రం ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. స్థానికులు, తల్లిదండ్రులు గాయత్రి కేంద్రం చేస్తున్న ఈ ప్రయత్నాలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరుతున్నారు.

# పండగ వాతావరణంలా అన్నదాన కార్యక్రమాలు





**వాంకిడి , సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):-**
వాంకిడి మండలం లోని గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం , మండపాల వద్ద పండగ వాతావరణం నెలకొంటున్నది. వాంకిడి మండల కేంద్రం లోని లక్ష్మి నగర్ లో త్రిశూల్ గణేష్ మండలి ఉదయం 10 గంటలకు మరియు హనుమాన్ ఆలయం లోని సార్వజనీక గణేష్ మండలి ఆధ్వర్యంలో ఒంటి గంటకు సోమవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి వినాయకునికి ఇష్టమైన రకరకాల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం పూజారి మాట్లాడుతూ. .భాద్రపద మాసంలో శుక్ల చతుర్థి తిథి నాడు వినాయక చవితి జరుపుకుంటారని, వినాయకుడి ఏనుగు తల జ్ఞానానికి ప్రతీక. కాబట్టి గణపతిని భక్తితో పూజిస్తే జ్ఞానం లభిస్తుంది. మనం ఏదైనా పని చేసేటప్పుడు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని పూజారి పేర్కొన్నారు. సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటయ్య ,మాజీ సర్పంచ్ బండే తుకారాం, కాంగ్రెస్ పార్టీ మండల గుర్నులే నారాయణ ,దీపక్ ముండే, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్, గాదె అనిల్, అవినాష్ ప్రవీణ్ కుమార్ , మండల వర్తక వ్యాపారస్తులు, గ్రామ పెద్దలు, గ్రామ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలోని రైతులందరికీ యూరియ

**(తెలంగాణ పత్రిక)సెప్టంబర్ 1 కూసుమంచి :**
సెప్టెంబర్ 3, 2025 అనగా బుధవారం నుండి జక్కేపల్లి, చేగోమ్మ మరియు కల్లూరుగూడెం సొసైటీలు మరియు కొత్తగా ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్ల నందు యూరియా పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. రైతులు యూరియా కోసం వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తెచ్చుకోవాలి. భూమి ఉన్న రైతు వచ్చినట్లయితే ఈపాస్ మిషన్లో వేలిముద్ర ద్వారా యూరియా ఇవ్వబడుతుంది. ఒకవేళ అట్టి రైతు రాలేని పక్షంలో కుటుంబ సభ్యులను పంపిస్తే వారి మొబైల్ కి వచ్చే ఓటీపీని వెంటనే చెప్పే విధంగా చూసుకోవాలి లేదా వారి మొబైల్ నైనా ఇచ్చి పంపించాలి. రైతులు కచ్చితంగా గుర్తించవలసిన విషయం ఏంటంటే క్రింద సూచించిన విధంగా ఆయా గ్రామాల రైతులు కచ్చితంగా సూచించబడిన సెంటర్ వద్ద మాత్రమే యూరియాను తీసుకోవాలి. వేరే సెంటర్ కి వెళ్తే యూరియా ఇవ్వబడదు కావున రైతులు గమనించగలరు. 1. చేగోమ్మ సెంటర్ నందు చేగొమ్మ మరియు ముత్యాలగూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులు

2. జీళ్లచెరువు గ్రామపంచాయతీ నందు జీళ్లచెరువు , కేశవాపురం మరియు మునిగేపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు

3. పోచారం పాత గ్రామ పంచాయతీ సెంటర్ నందు పోచారం మరియు కిష్టాపురం గ్రామాలకు సంబంధించిన రైతులకు

4. జక్కేపల్లి సెంటర్ నందు జక్కేపల్లి మరియు జక్కేపల్లి



ఎస్సీ కాలనీ గ్రామాలకు సంబంధించిన రైతులకు

5. జుజ్జులరావుపేట గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు జుజ్జులరావుపేట మరియు మల్లాయగూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

6. పెరికసింగారంలోని సొసైటీ గోడౌన్ నందు పెరికసింగారం, గోరీలపాడుతండా మరియు అజ్మీరా హిరామాన్ తండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

7. గట్టుసింగారంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు గట్టుసింగారం, లింగారం తండా మరియు మల్లేపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు

8. ఈశ్వరమాదారంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈశ్వరమాదారం, మంగలి తండా ,రాజుపేట మరియు రాజుపేట బజార్ గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

9. పాలేరులోని పాత గ్రామపంచాయతీ భవనం నందు పాలేరు మరియు నరసింహుల గూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

10. నాయకన్ గూడెంలోని గ్రామపంచాయతీ భవనం నందు నాయకన్ గూడెం మరియు భగత్వీడు గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు

11. చౌటపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో చౌటపల్లి మరియు బోడియా తండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

12. గైగొల్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలో గల డోర్ నెంబర్ 1బి12 నందు గైగొల్లపల్లి ,లాల్ సింగ్ తండా మరియు సంధ్యాతండా గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు

13. కొత్తూరులోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు కొత్తూరు మరియు ఎర్రగడ్డతండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

14. గురవాయిగూడెంలోని వాటర్షెడ్ భవనం నందు గురువాయిగూడెం, ధర్మతండ మరియు గంగబండతండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

15. కూసుమంచిలోని సొసైటీ కార్యాలయం నందు కూసుమంచి మరియు తుర్కగూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

16. లోక్యతండాలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు లోక్యతండా మరియు కోక్యతండ గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు

17. నేలపట్లలోని పాత లైబ్రరీ భవనం నందు నేలపట్ల మరియు అగ్రహారం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు యూరియా పంపిణీ చేయబడుతుంది. కావున రైతులు పైన సూచించిన విధంగా ఆయా సెంటర్ల నందు మాత్రమే తీసుకోగలరు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు

**-సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికే తీరని...**

**-వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..**

**-చిగురుమామిడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు..**



**చిగురుమామిడి,సెప్టెంబర్01 (తెలంగాణ పత్రిక):** కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరమని,వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి,సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డిలు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ చిగురు మామిడి మండల శాఖ కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం శ్రమించిన సుధాకర్ రెడ్డి మృతి దేశానికేతీరని లోటు అని చెప్పారు.విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని కమ్యూనిస్టు పార్టీలో వివిధ హోదాల్లో తన సేవలు అందించారని చెప్పారు.నల్గొండ నుండి రెండుసార్లు ఎంపీగా గెలిచి రాష్ట్ర సమస్యలను పార్లమెంటులో వినిపించారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల ఆందోళనలో సురవరం సుధాకర్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉండి పోరాడిన మహోన్నత వ్యక్తి సుధాకర్ రెడ్డి అని,వారి సేవలు మర్చిపోలేనివీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి,గూడెం లక్ష్మి,సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు తెరాల సత్యనారాయణ,నాయకులు బూడిద సదాశివ,అందే చిన్నస్వామి,పైడిపల్లి వెంకటేష్ గౌడ్,మాజీసర్పంచ్ గోలి బాపు రెడ్డి,పైడిపెల్లి శశి,తాళ్లపల్లి చిన్నచంద్రయ్య,ఎనగందుల రాజు,ఉస్మాన్ పాషా,మావురాపు రాజు,గందే కొమురయ్య,శ్రీమూర్తి సాయిరెడ్డి,బొట్ల పోచయ్య,అందె వెంకటి,చెప్యాల శ్రీనివాస్,గూళ్ల రాజు,విలాసాగరం అంజయ్య,బందెల శ్రీనివాస్,మంద ఎల్లయ్య,కయ్యం తిరుపతి,అందె తిరుపతి,అందె సంపత్, ఉత్తమ చారి,బింగి స్వామి పటేల్,రాకం అంజవ్వ,కంది వెంకన్న,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : బారాస

**– ఎకరాకు 25 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**





**నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను, రహదారులను సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అన్నారు. తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించేలా ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి 25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. లేనియెడల నష్టపోయిన రైతులతో కలిసి బారాస ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట బారాస మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, బారాస మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, మండల నాయకులు అనిల్,ఆనంద్ రావు పటేల్,శ్రీనివాస్ రావు మరియు రైతులు తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు

**-ఆది నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది**

**-అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతు నొక్కారు**

**-కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**





**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం సీతాలక్ష్మి మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పేరుతో గత ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో చర్చకు పిలిచి మాజీ మంత్రి హరీష్ రావు సమాధానాలను పదేపదే అడ్డుకున్నారని తెలిపారు. ఘోష్ కమీషన్ నివేదిక వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, అది కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా సిద్ధం చేసుకున్న నివేదిక అని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం తొలి తెలంగాణ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. తెలంగాణ కరువు ప్రాంతానికి నీరు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. అలాంటి అపర భగీరథుడిని అప్రతిష్ట పాలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ శతవిధాల ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టుపై కనీస పరిజ్ఞానం లేని మంత్రులు అడ్డదిడ్డమైన ప్రశ్నలు వేస్తూ.. సభాకాలాన్ని వృధా చేసి సభను తప్పుదోవ పట్టించారని స్పష్టం చేశారు. రూ. 87 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అనడం వారి అజ్ఞానానికి నిదర్శనమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రసాద్, తొగరు రాజశేఖర్, మునీర్, మాధవి, రామిళ్ళ మధు, పూర్ణచందర్ నాయక్, హనుమంతరావు, పోతురాజు రవి, రాజమౌళి, సాంబశివరావు, బి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, షారుక్, రిజ్వాన్, యాకూబ్ పాషా, రెహమత్, ఆర్ శ్రీనివాస్, షణ్ముఖ సాయి, కాపు నవనీత్, హాసిఫ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా ను రైతులు పెద్ద ఎత్తున వినియోగించాలి

**-యూరియా కంపెనీ ప్రజల తో మాట్లాడి ధర తగ్గింపు**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 01 ( తెలంగాణ పత్రిక )** ప్రస్తుతం యూరియా కోరత ఉన్న నేపథ్యంలో వానాకాలం సీజన్ లో రైతులు నానో యూరియా ను పెద్ద ఎత్తున వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సౌకర్యార్థంగా ఉండేందుకు యూరియా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ధర రూ.250 ఉన్న యూరియాను రూ.150 రూపాయలకే ఇప్పించేలా (సుమారు 75 రూపాయలు తగ్గింపు) చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రభుత్వము యూరియా బస్తాలు అధికంగా సరఫరా చేసినప్పటికీ కొంత మంది రైతులు ముందస్తు కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల యూరియా కొరత ఏర్పడుతుందన్నారు. రైతులు డిఏపి పొటాష్ ఎరువులు వాడకుండా యూరియా నే విపరీతంగా వాడుతున్నారని, దీని వలన పంట, నేల మరియు వాతావరణము ఏర్పడుతుందని, యూరియా బస్తాలు వేసేటప్పుడు పొలం బురద పదను ఉండాలని, కాని అందరు అందరి రైతులు పొలంలో నీరు ఉన్నప్పుడే యూరియా చళ్ళుతున్నారని, ఇలా చల్లడం వలన, మొక్కకు నత్రజని పోషకం అందక పోవడం తో ఇక రైతు విపరీతమైన డోస్ పెంచి వాడుతున్నారని కలెక్టర్ తెలిపారు.వరిలో ఒక ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాలు వాడుతున్నారని, ఇది చాలా ప్రమాదకరమైన విషయమని అన్నారు. యూరియాను అందరూ అధిక మొత్తంలో వాడడం ముందస్తుగా కొనుగోలు చేసుకోవడం వల్ల కృత్రిమ ఏర్పడి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.యూరియా కొరత సమస్య పరిష్కారానికి ఉత్తమమైన మార్గమే నానో యూరియా( ద్రావ రూపంలో ఉంటుంది )వాడకమని, దీన్ని పంట పై బాగా ఆకులు తడిసెటట్లుగా పిచికారి చేస్తే సరిపోతుందని, చేతి పంపు /పవర్ స్ప్రేయర్ తో గాని డ్రోన్ తో గాని పిచ్చికారి చేసుకోవచ్చు మెల్లగా ఎక్కువ రోజులు పని చేసి అధిక దిగుబడులు ఇస్తుందన్నారు. వరిలో రెండో డోసు, మూడో డోసు కొరకు ఈ నానో యూరియా వాడి మంచి ఫలితాలు పొందవచ్చని, జిల్లాలో ప్రభుత్వ చోరువతో ఇట్టి నానో యూరియా 500 యం ఎల్ బాటిల్లు 150 రూపాయలకే లభిస్తుందని, కావున ఇఫ్కో నానో యూరియా వాడి అధిక దిగబడులు పొందాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాగం దేవేందర్ యాదవ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక** బిఆర్ఎస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల దేవేందర్ యాదవ్ తండ్రి రాగం కొమర్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకులతో కలిసి సోమవారం దేవేందర్ యాదవ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ నరసింహ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది జలాలతో వేములవాడ లో తెలంగాణ తల్లికి జలాభిషేకం



**వేములవాడ, సెప్టెంబర్, 01, తెలంగాణ పత్రిక.** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో వేల ఎకరాలకు సాగునీరు అందించి, రైతన్న ముఖంలో సంతోషం నింపిన కెసిఆర్ పై కాలేశ్వరం కమిషన్ విచారణ పేరిట తప్పుడు నోటీసులు పంపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే తగిన గుణపాఠం చెప్తామని, బిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగ%శీ% ఆధ్వర్యంలో వేములవాడలో తెలంగాణ తల్లికి కాళేశ్వరం నది జలాలతో జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ తో వేల ఎకరాలకు సాగు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ది అని 60సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి తాగునీరు సాగునీరు లేక దుబాయ్ బొంబాయి వెళ్లిన రోజులు ఇప్పటికి మరచిపోలేము. రైతుల సమస్యకు పూర్తి పరిష్కారం అని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగింది. దాని ద్వారా ఎన్నో లక్షలు ఎకరాలు సాగులోకి వచ్చాయని ఈ ఘనత కెసిఆర్ గారిది అని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జి ఈర్లపల్లి రాజు, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు. మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, మల్లేశం,పోతు అనీల్, కొమిరే వెంకటసాయి మంతే సందీప్, ప్రేమ్ చారీ, పర్వేజ్, అంజాద్ పాషా, ఉమర్, ఎండి వఖిల్, మెడిపెల్లి రాజు,ఆదిత్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో




**కొడిమ్యాల, సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక):** కొడిమ్యాల పట్టణంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని ఎంపీడీవో స్వరూప సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో సమావేశమై, ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.బేస్మెంట్ స్థాయిలో నిలిచిపోయిన నిర్మాణాలను వెంటనే లెంటల్ స్థాయికి చేర్చాలని,అవసరమైన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులకు ఎంపీడీవో ఆదేశాలు ఇచ్చారు.పనులలో జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆమె హితవు పలికారు.ఈ పర్యటనలో ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఘనంగా బాలగణేష్ శోభయాత్ర




భీమారం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రం అవడం క్రాస్ రోడ్డు వద్ద గల బాలగణేష్ శోభయాత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఐదు రోజులు నిత్య పూజలు అందుకొని ఇవాళ్ళ గంగమ్మ ఒడికి వెళుతున్నాడు. ఈ సందర్భంగా చిన్నారులు అందరు భక్తి శ్రద్ధలతో నిష్టగా పూజలు జరిపి ఇవాళ్ళ శోభయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో చిన్నారుల, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉధృతంగా పరవళ్ళు తొక్కుతున్న పాకాల వాగు




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా, రాత్రి కురిసిన భారీ వర్షాలకు, గూడూరు మండలం లో ఉధృత్తంగా ప్రవహిస్తున్న పాకాలవాగు. గూడూరు, నెక్కొండ,కేసముద్రం మండలా లకు మధ్య రాకపోకలు బంద్. గూడూరు మండలం సీతానగరం సమీపంలో ఉన్న భీముని పాదం జలపాతం పరవాళు ృతొక్కతుంది. పర్యాటకులు అనుమతి లేదని బోర్డు ఏర్పాటు చేసిన పోలీసులు, ఫారెస్ట్ అధికారులు. కొత్తగూడ మండలంలో ఉధృత్తంగా ప్రవహిస్తున్న గుంజేడువాగు. కొత్తగూడ, నర్సంపేట మధ్య రాకపోకలు అంతరాయం. వాగుల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని, పోలీసులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్స్. కొత్తగూడ, గంగారం, గూడూరు మండలం లో అధికారులు అప్రమత్తతంగా వుండాలని, అధికారులకు అదేశాలను జారీచేసిన, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆద్వైత్ కుమార్ సింగ్.

## మందుబాబులకు అడ్డాగా మండల విద్యాశాఖ కార్యాలయం

నేరేడుచర్ల : సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక



మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. కార్యాలయానికి రక్షణ గోడ లేకపోవడం తో మందుబాబులు యదేచ్ఛగా రాత్రి వేళల్లో, సెలవు దినాల్లో తమ ఆవాసంగా ఏర్పాటు చేసుకొని తాగిన బాటిలతో తెచ్చుకున్న తినుబండారాలతో చిందరవందర చేసి వెళుతూ వస్తున్నారు. 31న ఆదివారం కావడంతో మందుబాబుల సొంత అడ్డాగా మారిపోయింది. ఈ కార్యాలయానికి అనుకొని పోలీస్ క్వార్టర్స్ కూత వేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్న మందుబాబులు డోంట్ కేర్ అన్నట్లుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. సోమవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది తరచూ ఇలా ఉండడంతో మండల ఎంఈఓ పోలీస్ అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మందుబాబుల కోసం నిర్ణీత స్థలాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇదే చగా ఎక్కడపడితే అక్కడ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు కార్యాలయాలు ఇతర ప్రైవేట్ ప్రాంతాలలో ఇలాంటి తంతు నడపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## గణపతి పూజలు నిర్వహించిన కీసర

మోతె , సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక



సోమవారం మండల పరిధిలోని బుర్కచర్ల , గోల్ తండ గ్రామాలలో గణపతి విగ్రహాల వద్ద గణపతి పూజల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ విగ్నేశ్వరుడి ఆశీషులతో మండలంలోని ప్రజలందరూ శుఖసంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా

-సహకార సంఘం వద్ద బారులు తీరిన రైతులు

కొడకండ్ల సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో సోమవారం రోజున సహకార సంఘం వద్ద ఉదయం నుండే రైతులు యూరియా కోసం వర్షం పడుతున్నా లెక్కచేయకుండా పెద్ద ఎత్తున బారులు తీరారు. యూరియా కోసం రైతులు ప్రతీరోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరుగుతూ వెళుతున్నారు. వచ్చిన కొద్దిపాటి యూరియా గంటలోపే అయిపోతుండటంతో గత్యతరం లేక రైతులు ఉసూరుమంటూ వెనుదిరిగి పోతున్నారు. రైతులు మాట్లాడుతూ రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి ఆరుకాలం కష్టపడుతూ పంటలను వేశామని , సీజన్లో సరైన సమయంలో యూరియా వేయకపోతే రైతు పూర్తిగా పంట నష్టపోయే అవకాశం ఉందన్నారు . ఈ విషయం ప్రభుత్వం అర్థం చేసుకుని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యూరియా కొరత లేకుండా చూడాల్సిన భాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులను కాపలాపెట్టి మరీ యూరియాను పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడంతో రైతులు పంట చేతికి రాదని ఆగమైపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైన్ లో నిలబడుతుంది రైతులు కాదు అంటున్న ప్రభుత్వ పెద్దలు క్షేత్ర స్థాయిలోకి వచ్చి చూస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు.రైతులకు రాజకీయాలు అంటగట్టవద్దని వారు విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని డిమాండ్ చేశారు.

# వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహణ

-వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి

-వినాయక నిమజ్జనం తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ ( తెలంగాణ పత్రిక )



వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టు దిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈత గాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలన్నారు.డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ,నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు.నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మేకానిక్ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి లు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## వేములవాడ దేవస్థానం నూతన ఈవోను మరియదాపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, సెప్టెంబర్, 01, తెలంగాణ పత్రిక.



ఈ రోజు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానికి నూతనంగా వచ్చిన ఈవో రమాదేవి ని మర్యాదపూర్వకంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన, యువత భాగస్వామ్యం వంటి అంశాలపై ఈ సందర్భంలో చర్చలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. వేములవాడ ఆలయం కేవలం తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవాలయం మాత్రమే కాకుండా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పునాది. ఇక్కడి అభివృద్ధి కోసం యువత ఎల్లప్పుడూ ముందుంటుంది వేములవాడ పట్టణం అభివృద్ధి చెందటానికి ఆలయ పర్యాటక అభివృద్ధి చాలా కీలకం. ఈ దిశగా యూత్ కాంగ్రెస్ నుండి పూర్తి సహకారం అందిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్, వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు నాగ మురళి, లౌడ్య శేఖర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, టౌన్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, వేములవాడ రూరల్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, అర్బన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ తిరుపతి, అర్బన్ కో-కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, రూరల్ కో-కోఆర్డినేటర్ సామల రజినీకాంత్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు సందెల శశి కుమార్, నక్క సాయి, అక్కి సునీల్, షాహిద్ పాషా, ఇర్ఫాన్, మల్లారం రాజేందర్, మ్యాదరీ జాన్ తదితరులు పాల్గొని ఆలయ అభివృద్ధి పట్ల తమ భక్తి, కట్టుబాటును వ్యక్తం చేశారు.

# గణనాథుడి కృపతో అన్నదాన మహోత్సవం

-గాజుల రామారం డివిజన్ పోచమ్మబస్తిలో అన్నదాన కార్యక్రమం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 1:



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధి పోచమ్మబస్తిలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల విశేష స్పందనతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని గణనాథుని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజుల రామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, దాసు, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేష్, శేఖర్, భరత్, జీవన్, ఉల్లాస్ రెడ్డి,అనిల్, వంశీ, సాయి నవదీప్, కార్తీక్, ఉపేందర్, శివ, జర్నలిస్టులు పెంటయ్య, పీట్ల శివకుమార్, పాండు ముదిరాజ్, గణేష్, నరేష్, జెల్ల శివ, శివ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మట్టి గణపతిని దర్శించుకున్న బీజేపీ నాయకులు

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.01

హుస్నాబాద్ పట్టణంలోని బస్ డిపో వెనుక కాలనీలో బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఉదయం పూజ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో, కాలనీవాసులతో కలిసి గణనాథుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీవాసులు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతిని కోలువుదిర్చారు. ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో విరాజిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, నారోజు నరేష్, లకవత్ శారద, నాయకులు పాల్గొన్నారు.

# మన పాఠశాల - మన ఆత్మగౌరవం నినాదంతో విద్యార్థుల ప్రతిజ్ఞ

కొడిమ్యాల, సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సోమవారం “మన పాఠశాల %-% మన ఆత్మగౌరవం” నినాదంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ప్రార్థన సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల ఆస్తులను, సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, నైతిక విలువలను పెంపొందించుకోవాలని, ప్రకృతిని పరిరక్షించేందుకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ



చేశారు. అలాగే, తల్లిదండ్రులు మరియు గురువులకు గౌరవం ఇవ్వాలని, పాఠశాలలో వివక్ష లేని వాతావరణాన్ని నెలకొల్పాలని, అందరం సమానమనే భావనతో ముందుకు సాగాలని ప్రతినబ్దత వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజగంగయ్య, రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకట రమణరావు, జిల్లా నాయకులు గోనేపల్లి శ్రీనివాస్, కళ్యాణ్, అంకటి లింగారెడ్డి, మన్మథ రెడ్డి, రాజన్న, శ్రావణి, వనజ తదితరులు పాల్గొన్నారు.భీమారం తపస్ మండల అధ్యక్షుడు గడ్డం తిరుమల్ రెడ్డి, కొడిమ్యాల తపస్ మండల నాయకులు ఐలయ్య, ఎర్రోజు మోహనాచారి, నాగరాజు, ప్రశాంత్, దేవరాజం, బొమ్మ సురేష్, జగదీశ్వర్, విజయ్ కుమార్, భూపతి రెడ్డి, వెంకటేశం, రామ్మోహన్, వెంకట భాస్కర్, ఉమేష్, సతీష్, అశోక్, తిరుపతి, పద్మజారాణి, కవిత, మునీశ్వరి, మమత, శిరీష, గీత, పల్లవి, స్వాతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి..

పెద్దపల్లి జిల్లా ఆర్.సి.సెప్టెంబర్ 01(తెలంగాణ పత్రిక):

పెద్దపల్లి జిల్లాలో నూతన గృహ నిర్మాణ పనులను చేపడుతున్న ఇంటి యజమానులు,బిల్డర్లు, ప్లంబింగ్,ఎలక్ట్రికల్,టైల్స్, మార్బుల్ పనులకు స్థానిక యూనియన్ కార్మికులనే నియమించుకోవాలని శ్రీ. రాజరాజేశ్వర టైల్స్ అండ్ మార్బుల్ అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర సదానందం, సాంస్కృతిక కళాకారుల సంక్షేమ సంఘం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్,జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవి కోరారు.సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ,స్థానికేతర కార్మికులు తక్కువ ధరకు పని చేయడానికి ముందుకు వస్తున్నప్పటికీ,వారి పని నాణ్యత ఆశించిన స్థాయిలో ఉండటం లేదని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. నాసిరకం పనుల వల్ల ఇంటి యజమానులకు




ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయని, పని మధ్యలో వదిలివెళ్లిపోవడం, సమస్యలు తలెత్తినప్పుడు అందుబాటులో లేకుండా పోవడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని వారు తెలిపారు.స్థానిక యూనియన్లో సభ్యులుగా ఉన్న కార్మికులను నియమించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని,స్థానిక కార్మికులు తాము చేసే పనికి పూర్తి బాధ్యత తీసుకుంటారన్నారు.ఒకవేళ భవిష్యత్తులో ఏవైనా సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు.ఈ పద్ధతి ద్వారా ఇంటి యజమానులు సుదీర్ఘకాలం పాటు భరోసా పొందవచ్చని,నాణ్యమైన పనికి హామీ లభిస్తుందని పేర్కొన్నారు. పని కోసం పెదపల్లికి వచ్చే ఇతర ప్రాంతాల కార్మికులు సైతం స్థానిక యూనియన్లో చేరి సహకరించాలని అసోసియేషన్ నాయకులు తెలిపారు.దీనివల్ల కార్మికులందరికీ ఒక వేదిక ఏర్పడుతుందని,పని నాణ్యత, పారదర్శకత మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం ద్వారా స్థానిక వృత్తులకు మద్దతు లభిస్తుందని, సమాజంలో సౌభ్రాతృత్వం కూడా పెంపొందుతుందని అసోసియేషన్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కోశాధికారి గడ్డం తిరుమల్, ప్రచార కార్యదర్శి మిరినల రవీందర్ రావు,ఉప్పు వెంకటేశ్వర్లు,భరణి రమేష్, గడ్డం శేఖర్,ఇరుగురాళ్ల అంజి,కొండి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ జెడికి వీడ్కోలు.. కొత్త జెడికి స్వాగతం

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేసిన బి.శంకర్ పదోన్నతిపై ఇటీవల మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో విజయ్ భాస్కర్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన శంకర్ ను, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయభాస్కర్ ను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా



అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్,పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్,ధర్మారం మండల అధ్యక్షులు,జంగ మహేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి బోధన్ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం

తెలంగాణ దినపత్రిక సెప్టెంబర్ 1.

బోధన్ నియోజకవర్గంలోని భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ బోధన్ మండలంలో పలు గ్రామాలైన ఉన్నా,మందర్న , ఖద్గం, కోపర్గా, హంగర్ గా, నీలా, మొదలగు ప్రాంతాలలోని వేలాది భారీ ఎకరాల భూమి నీట మునిగిందని అన్నారు. పలు గ్రామాల్లోని పేదల ఇండ్లు వర్షాల కారణంగా కూలిపోయాయని రోడ్లు సైతం కొట్టుకుపోయాయని అన్నారు. ముఖ్యంగా కామారెడ్డి మెదక్ నిజామాబాద్ నిర్మల్ జిల్లాలు తీవ్రంగా రైతులు నష్టపోయాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పేద ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్టం కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని కూలిపోయిన ఇండ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించు ఇవ్వాలని అన్నారు. ఉపాధి కోల్పోయిన ప్రజలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.



నరేంద్ర మోడీ సర్కార్ ఈ నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి రైతులకు ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు వేషాల గంగాధర్ కె బాలయ్య జంగం గంగాధర్ దాసి గోపి పత్రి ఎల్లయ్య జి సాగర్ పేట పోశెట్టి మొదలగు వారు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఫోటో స్టూడియోలు ఒక్కరోజు బంద్





పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)

పెరిగిన ముడిసరుకులు, నిర్వహణ భారం పెరిగినందున నూతన ధరలు అమలుకొరకు జిల్లావ్యాప్తంగా ఒకరోజు ఫోటో స్టూడియోల బంద్ పాటిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనిలొ భాగంగా మంగళవారం బంద్ చేపట్టనున్నట్లు,వ్యాపారులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## గూడూరు మండలం లో గొల్ల కురుమ యాదవ సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

-42 శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్ల కురుమ యాదవులు ఏకం కావాలి

-రిజర్వేషన్లకు కోసం ఐక్య మద్యంతో పోరాటానికి సిద్ధం కావాలి



మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 01

మహబూబాబాద్ జిల్లాలో ఐదవ తేదీన యశోద గార్డెన్ నర్సంపేట బైపాస్ రోడ్డు లో జరిగే సదస్సును విజయవంతం చేయాలి . గొల్ల కురుమ యాదవ సదస్సు కరపత్రంను ఆవిష్కరణ చేసిన టీ పిసిసి వర్కింగ్ చైర్మన్ మేకల విరన్న యాదవ్ మరియు మానుకోట జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చీర అశోక్ కురుమ మాజీ సర్పంచ్ ఆవుల అశోక్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మండల ఉపేందర్ కురుమ గ్రామ అధ్యక్షులు కోరే కుమారస్వామి కురుమ జిల్లా కమిటీ మెంబర్ కిషన్ రామ సాని సురేందర్ యాదవ్ మండల మల్లేష్ కురుమ పోతురాజు రవి కురుమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐపీపీబీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 01 తెలంగాణ పత్రిక

ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం పెద్దపల్లి ప్రధాన తపాలా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బానోతు నంద మాట్లాడుతూ తపాలా శాఖలో బ్యాంకింగ్ సేవలు ప్రారంభించిన స్వల్ప కాలంలోనే డివిజన్ పరిధిలో రెండు లక్షల 50 వేల ఖాతాలు తెరవడం జరిగిందని, డివిజన్ పరిధిలోని ప్రతి పోస్ట్ ఆఫీస్ లో డిజిటల్ చెల్లింపులు, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, బాలల ఆధార్, మొబైల్ నెంబర్ అప్డేట్ తో పాటు ఇంటివద్దకే బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ గీద కిరణ్ రెడ్డి, గౌరవ్ కుమార్, పోస్టల్ ఇన్స్పెక్టర్ అరికిల నరేశ్ ,పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తోర్తి రాజేశ్, హెడ్ పోస్ట్ మాస్టర్ బి. శ్రీనివాస్ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యామిలీ కోర్టులు ఏర్పాటు చేయాలి

సత్తుపల్లి, సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)



నూతన జిల్లా ఎస్సీ ఎస్టీ , ఫ్యామిలీ కోర్టుల కోసం కేంద్రమంత్రి రాందాస్ అథవాలేకి, తెలంగాణ రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి కి లేఖ రాసినట్లు తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు, ఎన్సీపీ పార్టీ, ఎన్డీఏ అలయన్స్ మద్దిశెట్టి సామెలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు సమీపంలోనే న్యాయం లభించేలా ఎస్సీ/ఎస్టీ కోర్టులు, ఫ్యామిలీ కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో ఇలాంటి కోర్టులు లేకపోవడంతో ప్రజలు ఖమ్మం వరకు వెళ్లి కేసులు నడపాల్సి వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కారణంగా సామాన్య ప్రజలకు అధిక ఖర్చులు, సమయ వృథా అవుతున్నాయి అన్నారు. కుటుంబ వివాదాలు, వారసత్వ సమస్యలు, ఎస్సీ/ఎస్టీ కేసులు ఎక్కువ కాలం వాయిదా పడుతున్నాయి అన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు కోర్టులకు హాజరుకావడం కష్టసాధ్యమవుతోంది అన్నారు. న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు సమీపంలోనే కోర్టు సేవలు పొందగలిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి” అని ఆయన అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మద్దిశెట్టి సామెలు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అథవాలే కి మాత్రమే కాకుండా, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గౌరవ ప్రధాన న్యాయమూర్తి కి కూడా లేఖ రాశారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కోర్టుల స్థాపనకు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

## గణనాధుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, పాల్వంచ పాల్వంచ మండల కేంద్రంలోని, గొల్లగూడెం, సుజాతనగర్ లోని హరిజనవాడ ప్రాంతాల్లో కొలువై పూజలు అందుకుంటున్న గణనాధులను దర్శించుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కోరిన కోరిక నెరవేరుస్తారని, విఘ్నేశ్వరుడు తమ తల్లిదండ్రులే మొదటి గురువుగా భావించి లోకాలకే ఘన అధ్యక్షుడు అయ్యాడని, అది మనం మరవకూడదని, తెలిపారు. ప్రజలందరిపై ఆయన ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ స్కూల్ ఆధ్వర్యంలో గణేశుని నిమజ్జనం



మోతె , సెప్టెంబర్ 1తెలంగాణ పత్రిక

మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువుతో పాటు భక్తి కూడా అవసరమని తల్లిదండ్రులతో పాటు గురువులను కూడా పూజించాలని అలాగే భక్తిని కూడా అలవర్చుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్ కుమార్ ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు , విద్యార్థిని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హంగార్గ లో ఘనంగా వినాయకుని శోభయాత్ర



పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 1.

పోతంగల్ మండలంలోని హంగార్గ గ్రామంలో వినాయకచవితి పండుగ పురస్కరించుకుని గ్రామాలలో మండపాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాల నిమజ్జనం సోమవారం ఘనంగా జరిగింది. ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. పోతంగల్ మండలంలోని హంగర్గ (ఎం) గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాల వద్ద చిన్న, పెద్దలు, మహిళలూ, యువకులు ఎంతో సంబరంగా భజన, సాంస్కృతిక ప్రదర్శనలతో యువత కోలాహలంగా గ్రామంలోని వీధుల గుండా వినాయక శోబయాత్ర నిర్వహించి స్థానిక మంజీరా నదిలో నిమజ్జనం చేశారు.

## అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్కబావి, కృష్ణారెడ్డి పేట్, వందనపురి (రామ్ కి సేన), వందనపురి రోడ్ నంబర్-15 కాలనీలలో నేడు వినాయక మండపాల వద్ద భక్తుల కోసం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీన్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కృష్ణ యాదవ్, బిల్లె శ్రీనివాస్, రాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్నారు. భక్తులందరికీ ఆశీస్సులు అందిస్తూ "స్వామివారి కృపతో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని మనసారా కోరుకుంటున్నాము" అని ప్రముఖులు తెలిపారు.

## చెత్తాచెదారానికి నిలయంగా రామచంద్రాపురం సండే మార్కెట్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 1 తెలంగాణ పత్రిక





రామచంద్రాపురం పట్టణంలోని సండే మార్కెట్ చెత్తాచెదారంతో నిండిపోగా, మార్కెట్ వాతావరణం అసహనకరంగా మారింది. ఇటీవల పటాన్చెరుకు వెళ్లే రహదారిపై సిసి రోడ్డు పనులు చేపట్టగా, ఆ మరమ్మతుల వ్యర్థాలను మార్కెట్ ప్రాంగణంలోనే పోసేశారు. దీనితో మార్కెట్ నిర్వహించుకునే వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్త, రోడ్డు వేస్టేజ్ కారణంగా దుర్వాసన వ్యాపించి మార్కెట్ ప్రాంగణం దుర్భర స్థితికి చేరుకుంది. GHMC వార్డు కార్యాలయనికి కూత వేటు దూరంలో ఉన్న ఈ సమస్యను అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మార్కెట్లో వేసిన చెత్తను తొలగించి, శుభ్రమైన వాతావరణం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణిలో కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయాలని రైతులు కలెక్టర్ కు వినతి

కోడిమ్యాల సెప్టెంబర్ 01. (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పోతారం, సూరంపేట పంప్ హౌస్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న కాలువల నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలని కోరుతూ, రైతులు కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా వినతిపత్రం అందజేశారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో గెలిచిన 6 నెలలలోపు కాలువల పనులు పూర్తిచేస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ఇప్పటి వరకు వాటిని అమలు చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువలు అసంపూర్తిగా వదిలేయడం వల్ల పంటలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్టు పేర్కొన్నారు.పంటలు ఎండిపోవడంతో పాటు, ఆర్థికంగా దెబ్బతింటున్న రైతులు "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నదానిలా పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలువల పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.ఈ వినతిపత్రం అందజేసే కార్యక్రమంలో కొడిమ్యాల మండల ఐక్య రైతు వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహారెడ్డి. రేకులపెల్లి తిరుపతి రెడ్డి, రాచకొండ చందు, అక్కినపెల్లి నరేష్, మొగిలి వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

## గూడూరు మండలం లో గొల్ల కురుమ యాదవ సదస్సు కరపత్రాలు ఆవిష్కరణ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబరు 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, 42 శాతం రిజర్వేషన్ల సాధనకై గొల్ల కురుమ యాదవులు ఏకం కావాలి. రిజర్వేషన్లకు కోసం ఐక్య మద్యంతో పోరాటానికి సిద్ధం కావాలి. మహబూబాబాద్ జిల్లాలో ఐదవ తేదీన యశోద గార్డెన్ నర్సంపేట బైపాస్ రోడ్డు లో జరిగే సదస్సును విజయవంతం చేయాలి. గొల్ల కురుమ యాదవ సదస్సు కరపత్రంను ఆవిష్కరణ చేసిన, టీ పిసిసి వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, మానుకోట జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు చీర అశోక్ కురుమ, మాజీ సర్పంచ్ ఆవుల అశోక్, మండల కురుమ సంఘం అధ్యక్షుడు మండల ఉపేందర్ కురుమ, గ్రామ అధ్యక్షులు కోరే కుమార స్వామి కురుమ, జిల్లా కమిటీ మెంబర్ కిషన్, రామసాని సురేందర్ యాదవ్, మండల మల్లేష్ కురుమ, పోతురాజు రవి కురుమ,తదితరులు పాల్గొన్నారు.

## బోరిగాంలో ఇల్లు దగ్ధం

-రూ.65వేల ఆస్తి నష్టం



ముధోల్,01సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలోని బోరి గాం గ్రామానికి చెందిన లక్ష్మి అ నేమహిళ ఇంటికి సోమవారం ఉదయం ప్రమాదవశాత్తుగా నిప్పు అంటుకోని ఇల్లు దగ్ధ మైంది. స్థానికులు కథనం ప్రకా రం తన ఉన్న ఇంట్లోని దేవు ళ్ళ కు దీపం ముట్టించి వేరే ఊరికి బాధితురాలు బయలు దేరింది. ప్రమాదవశా త్తు ఆ దీపం ఇంటికి తగిలి మంటలు అంటుకున్నాయి. ఈ విషయా న్ని గమనించిన స్థానికులు బాధితురాలికి ఫోన్ చేసి సమా చారం అందించారు.మంటలు చుట్టు పక్క వ్యాపించకుండా నీళ్లను స్థానికులు పోసి మంట లను ఆర్పి వేశారు. ఇంట్లో ఉ న్న బట్టలు, ఆహార ధాన్యాలు, నగదు 20వేల రూపాయలు, కాలి బూడిద అయ్యాయని బాధితురాలు లక్ష్మి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్ ఐ నారాయణ పటేల్ సంఘట న స్థలానికి చేరుకొని ప్రమాదం కు గల వివరాలను అడిగి తె లుసుకున్నారు.స్థానికుల సమ క్షంలో పంచనామ నిర్వహిం చారు. సుమారు 65 వేల వర కు ఆస్తి నష్టం వాటిల్లిందని చేసినట్లు బాధిత మహిళ తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.

## రైతుల తప్పని తిప్పలు



గుండాల,తెలంగాణ పత్రిక:



గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ముందు రైతులు యూరియా కొరకు తండోపతండాలుగా ఉదయం నుండి వరస క్రమంలో నిలబడ్డారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పది ఎకరాలు ఉన్న రైతుకు ఒక యూరియా బస్త మాత్రమే ఇస్తే వ్యవసాయం ఎలా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచన చేసి యూరియా సరిపోయే అంతగా ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు.పరపతి సంఘం సభ్యులను వివరణ కోరగా ఒక లోడు ఆర్డర్ పెడితే కేవలం 270 బస్తాలు మాత్రమే రావడం వలన రైతులకు ఇబ్బంది జరుగుతుందని యూరియా కొరతతో పెట్టిన ఆర్డర్ పూర్తిస్థాయిలో పంపియడం లేదని తెలిపారు.

## చిల్లర డబ్బులు వద్దు భరోసా పెన్షన్ కావాలి

-మా పెన్షన్ మా హక్కు

-కోటగిరి పి.ఆర్.టి.యు. టీఎస్ డిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్1.






సిపిఎస్ కు వ్యతిరేకంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి కోటగిరి మండలం నుంచి దాదాపు 40 మంది ఉపాధ్యాయునిరాలు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. వారు ధర్నాలో పాల్గొని పలు నినాదాలు చేశారు మా పెన్షన్ మా హక్కు హక్కు, చిల్లర డబ్బులు వద్దు బారోసా పెన్షన్ కావాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డులు ధరించి ధర్నాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోటగిరి పి ఆర్ టి యు మండల అధ్యక్షులు బర్ల సాయులు, ప్రధాన కార్యదర్శి ఉదయ్ చందర్, పోతంగల్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి నాగనాథ్, కోటగిరి మండల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంగరాజు, జిల్లా కార్యదర్శి కే కృష్ణమోహన్, కోటగిరి మండలం అసోసియేట్ అధ్యక్షులు పాషా, కార్యదర్శి రాజు మరియు కోటగిరి పోతంగల్ మండలాలకు సంబంధించిన రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ఉపాధ్యాయునిలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com